Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 49 సంచిక 84

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

సోమవారం 25-6-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

S.S.L.C. 1963
లిఫ్‌కో ఆంధ్రా ఇంగ్లీషు నోట్సు వి రు. 3-00
లిఫ్‌కో మద్రాస్ తెలుగు నోట్సు వి రు. 2-00
లిఫ్‌కో ఆంధ్రా తెలుగు నోట్సు వి రు. 3-00
LIFCO. Madras-17; M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches, and Higginbothams, Mount Road., Madras-2 & Railway Stalls.

ధనవంతుల్లో గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాల తగ్గింపు

కొన్ని సర్కిళ్లు. డివిజన్లు ఎత్తివేయవలసి వచ్చినట్లు శాసనసభలో మంత్రి వెల్లడి

తొలగింపబడిన సిబ్బందిలో అర్హులైనవారికి ఇతరత్రా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 25:

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ వావిలా - గోపాలకృష్ణయ్య కోరిన వివరణకు సమాధానంగా ద్రవ్యాభావంవల్ల గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలను తగ్గించినందువల్ల ఉద్యోగంనుంచి తొలగింపబడిన అర్హత, యోగ్యతగల సిబ్బందిని సాధ్యమైనంతవరకు ఇతరత్రా ఉద్యోగాల్లోకి తీసుకోవలసిందిగా ఉత్తర్వులు ఇవ్వబడినవని చెప్పారు.

మూడు సంవత్సరాలుగా విద్యార్హతగల అనుభవం వున్నవారికికూడా ఉద్యోగాలనుంచి తొలగించినందువల్ల నిరుద్యోగంతో బాధపడుతున్నారని, వారికి తగినఏర్పాట్లు చూపించడం ప్రభుత్వ ధర్మమని శ్రీ వావిలాల సూచించారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య పాత సర్కిళ్లు ఎత్తివేసినా క్రొత్త సర్కిళ్లు ఏర్పాటుచేస్తూ పెద్దఉద్యోగాలకు ప్రమోషన్లుఇస్తూ క్రింది ఉద్యోగులను అనుభవం కలవారని తీసివేయడం సమంజసం కాదన్నారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు మూడవ ప్రణాళికలో రు. 825 లక్షలు కేటాయించినందువల్ల ఆ సొమ్ము చాలకుండా వున్నదన్నారు. 1961_62 లో రు. 18720000, 62-63 లో రు. 185 లక్షలు ప్రణాళికలో కేటాయించబడింది. అయినా రాష్ట్ర విద్యుచ్ఛక్తిమండలి గతేడాలు రు. 620 లక్షలవరకు ఈ పథకాలక్రింద సొమ్ము వ్యయం చేసింది. ఈ ఏడాది రు. 240 లక్షలు కేటాయించబడింది. ఈ సొమ్ములో రు 189 లక్షలు గత ఏడాది బుణంనుంచి రు 111 లక్షలు ఈ ఏడాది చేయబోయే బుణంనుంచి ద్రవ్యపీఠంలో వుంచుకునే ఈ వ్యయం జరిగింది."

కొన్ని డివిజన్ల ఎత్తివేత

ద్రవ్యాభావంవల్ల అనంతపురం, కర్నూలు సర్కిల్, విశాఖ డివిజన్‌లోని విజయవాడ విభాగం, రెండు డివిజన్లు, 8 సబ్-డివిజన్లు, ఎత్తివేయవలసి వచ్చింది. అందువల్ల రెండు ప్రాంతాలలోను మొత్తం మూడువేల మూడువందల ఎనభైమందిని ఉద్యోగంలోంచి తొలగించవలసి వచ్చింది. అందులో 42 మందిని మళ్లీ తీసుకున్నారు. అర్హత, యోగ్యత, గల సిబ్బందిని క్రొత్తగా ఏర్పాటు చేయబోయే పనులలో తీసుకోవలసిందిగా కూడా ఉత్తర్వు ఇవ్వబడినవి. అందులో 500 మటుకే సర్దుబాటైవున్నారు. నెల్లూరు రాజమండ్రి, క్రొత్తగూడెంలలో ఏర్పాటు చేయబోయే క్రొత్త సర్కిళ్లలో అనుభవంగల కంట్రాక్టర్లే పనికి పూనుకున్నా, కేవలం తక్కువకు తీసివేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని వారిని కూడా కోరాం. అనివార్యమై సంగుపలన సేసిబ్బందిని తగ్గించవలసివచ్చింది. మరికొద్దిమేర పనులు లేకపోతే సందర్భాలేమయినావుంటే ప్రభుత్వం దృష్టికి తెస్తే తగు న్యాయం చేకూర్చడానికి ప్రయత్నించగలం."

కొన్ని డివిజన్ల ఎత్తివేత

ద్రవ్యాభావంవల్ల అనంతపురం, కర్నూలు సర్కిల్, విశాఖ డివిజన్‌లోని విజయవాడ విభాగం, రెండు డివిజన్లు, 8 సబ్-డివిజన్లు, ఎత్తివేయవలసి వచ్చింది. అందువల్ల రెండు ప్రాంతాలలోను మొత్తం మూడువేల మూడువందల ఎనభైమందిని ఉద్యోగంలోంచి తొలగించవలసి వచ్చింది. అందులో 42 మందిని మళ్లీ తీసుకున్నారు. అర్హత, యోగ్యత, గల సిబ్బందిని క్రొత్తగా ఏర్పాటు చేయబోయే పనులలో తీసుకోవలసిందిగా కూడా ఉత్తర్వు ఇవ్వబడినవి. అందులో 500 మటుకే సర్దుబాటైవున్నారు. నెల్లూరు రాజమండ్రి, క్రొత్తగూడెంలలో ఏర్పాటు చేయబోయే క్రొత్త సర్కిళ్లలో అనుభవంగల కంట్రాక్టర్లే పనికి పూనుకున్నా, కేవలం తక్కువకు తీసివేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని వారిని కూడా కోరాం. అనివార్యమై సంగుపలన సేసిబ్బందిని తగ్గించవలసివచ్చింది. మరికొద్దిమేర పనులు లేకపోతే సందర్భాలేమయినావుంటే ప్రభుత్వం దృష్టికి తెస్తే తగు న్యాయం చేకూర్చడానికి ప్రయత్నించగలం."



తాయ్‌లాండ్‌లో అమెరికా సేనల ఉనికి లావోస్‌కు ప్రమాదకరం

పైదొలగాలనికొత్తలావోస్ ప్రభుత్వం హెచ్చరిక

వియన్‌తియాన్, జూన్ 24:

పొరుగు రాజ్యమైన తాయ్‌లాండ్‌లో అమెరికా సాయుధ దళాలు వుండడం లావోస్ తాటస్థ్యానికి ప్రమాదకరమని లావోస్‌లో క్రొత్తగా ఏర్పడిన తాత్కాలిక సంకీర్ణప్రభుత్వం ప్రకటించింది.

లావోస్‌లోని వామపక్ష దళాలు క్రిందటి నెల నామ్‌థాను ఆక్రమించుకొన్నమీదట ఇంకా ముందుకు పురోగమించగా అమెరికా వాణిజ్యశంవారు తాయ్‌లాండ్‌లో ప్రవేశించిన విషయం పాఠకులకు విదితమే.

లావోస్ క్రొత్త ప్రభుత్వం తన విధానాన్ని వివరిస్తూ చేసిన ప్రకటనలో అమెరికా దళాల ఉపసంహరణ కోరబడింది.

నిన్న నెలకొన్న సూతన మంత్రివర్గ ప్రథమ సమావేశం జరుగగానే దేశ నుంతటా పోరు విరమణకు ఉత్తర్వులు జారీ అయినవి.

తటస్థ విధాన ప్రకటనపై సంతకం చెయ్యడంకోసం వామపక్ష పాథేట్ లావో అయిన తటస్థవర్గ ప్రతినిధి, విదేశాంగ మంత్రి అయిన శ్రీ క్విన్‌షమ్ పోత్సేనా నాయకత్వాన ఏడుగురు సభ్యులకల ప్రతినిధి వర్గాన్ని పంపేందుకు మంత్రివర్గం నిర్ణయించింది.

లావోస్ సంకీర్ణ ప్రభుత్వం శాంతికి, విదేశీ వ్యవహారాలలో తటస్థ విధానానికు, ప్రాదేశికాధికారి రక్షణకు కృషి చెయ్యగలదని విధాన ప్రకటనలో వెల్లడించబడింది.

రాజకీయ ఖైదీలను, నిర్బంధితులను విడుదల చెయ్యడం గురించి పరిశీలనలు జరపడం తమ తక్షణ కర్తవ్యాలలో ఒకటని క్రొత్త ప్రభుత్వం విశదపరిచింది.

వ్యాపార పరిష్కారానికి తావులేదని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, చైనా భారతదేశాలు ఒకచోట ముఖాముఖి సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. శ్రీనెహ్రూ జీవితకాలం ఈ సమస్య పరిష్కారం కాకపోతే, భవిష్యత్తును గురించి బెంగపడవలసి వస్తుందని శ్రీ జయప్రకాశ్ తెలియజేశారు.

జాతిపై క్యతిను గురించి పేర్కొంటూ, ప్రతి భారతీయుడు తన పొరుగువానితో హింసా కృత్యాలకు దిగనని శపథం చేయాలని చెప్పారు.

జాత్యహంభావంవల్ల మానసిక రోగాలు

లండన్, జూన్ 23: మానసిక ఆరోగ్యానికి జాత్యహంభావం కారణం కాగలదని బ్రిటిష్ వైద్య విషయాల పత్రిక "ది మెడికల్ ఆఫీసర్" వ్రాసింది. ఈ కష్టంలో వుండే విషం ఒక వ్యాధిలో విషం కంటే చాలా భయానకమైనది. దీని కారణంగా ద్వితీయ ప్రపంచ యుద్ధంలో లక్షలాది హతులయారు. ఈ వాదు అంతిమ హత్యాకాండ జరుగకపోయినా ఈ కష్టి అనేది మనస్సులను కలుషితం, విషపూరితం గావిస్తున్నది" అని పేర్కొన్నది.

ఆర్థికంగా కెనడాలో అత్యవసర పరిస్థితి

105కోట్లడాలర్లుబుణంచేయాలనిఖర్చులు తగ్గించిపొదుపుచేయాలని ప్రభుత్వ నిర్ణయం

అటావా, జూన్ 24: ఆర్థిక పరిస్థితి ఎర్పడినందువ పొదుపు కార్యక్రమాన్ని, బుణసేకరణను, ప్రధాని శ్రీ డీఫెన్‌బేకర్ నేడు ప్రకటించారు. ప్రభుత్వఖర్చులలో కొత్త కొత్త టారిఫ్‌ల విధింపు ఇందులో వున్నాయి. విదేశీద్రవ్య నిల్వలహరింపును అరికట్టేందుకు 105 కోట్లడాలర్లు బుణం రూపేణా స్వీకరించినట్లు తెలిపారు.

కెనడాకు 30 కోట్లడాలర్లు ఇవ్వనున్నట్లు వాషింగ్టన్‌లో అంతర్జాతీయ ద్రవ్యనిధి ఒకప్రకటన గావించింది. ఎగుమతి దిగుమతి బ్యాంకు 40 కోట్లడాలర్లు ఇవ్వనున్నట్లు తెలపింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ 10 కోట్లడాలర్లు సమకూర్చబోతున్నది. అమెరికా ఫెడరల్ రిజర్వు సిస్టంతో బ్యాంక్ ఆఫ్ కెనడా పేరిట ఒక ఏర్పాటు కూడా చేసుకుంది.

గతివారంలో కెనడాలో ఎన్నికలు జరిగినందువ రిజర్వు నిధులు చాలా ఖర్చయి పోయాయని వాషింగ్టన్‌లో ఒక ప్రతినిధి అన్నారు.

ఫ్రెంచి 'టారిఫ్'లో మార్పులు

పారిస్, జూన్ 24: సమిష్టి విపణి వాణిజ్యంలో జులై 1 నుంచి పరిచయగల టారిఫ్(ఎగుమతి దిగుమతి సుంకాలు) మార్పులను ఫ్రెంచి ప్రభుత్వం నేడు ప్రకటించింది. పారిశ్రామిక సరుకులపై సుంకాన్ని 50 శాతంవరకు తగ్గించారు. విపణిదేశాలతో జరిగే వాణిజ్యవిధానాలకు అనుగుణంగా ఇతరదేశాలతో జరిగే వాణిజ్యాన్ని సవరించేందుకు టారిఫ్ వ్యవస్థనే మార్పుచేశారు. పరిమాణాలలో దుంపలు, కోడిగ్రుడ్లు, కోళ్లు మొదలగు వాటిపై సుంకం విధింపు రద్దుచేశారు.

గోపాలన్‌కు విశ్రాంతి

న్యూఢిల్లీ, జూన్ 23: లోక్‌సభలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌కు నెలాఖరుపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందిగా వైద్యులు సలహాఇచ్చారు. ఆయన పరిస్థితి అంతగా బాగుండలేదని వైద్యపరీక్షలో తేలిందని, అందువల్ల ఆయన కార్యక్రమాలన్నీ రద్దుచేయబడినవని ప్రకటించబడింది.

గ్రామోద్యోగుల మహాసభ

ఆగస్టు 12 న కాకినాడలో: రాష్ట్ర సంఘాధ్యక్షుని ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 24: గ్రామపరిశ్రమల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, ఆగస్టు 12 న ఆంధ్ర గ్రామోద్యోగుల మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారని రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు నేడొక ప్రకటన చేశారు.

గ్రామోద్యోగులు తమ విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను యీ మహాసభ చర్చిస్తుందని ఆయన తెలియజేశారు.

ప్రపంచ యువ జనోత్సవాలు

హైదరాబాద్, జూన్ 24: ప్రపంచ యువజనోత్సవాలకు సన్నాహాలుచేసే సంఘం దాని ఛైర్మన్ ఆలీదారీఖాన్ అధ్యక్షతన సమావేశమై యీఉత్సవాలను గ్రామగ్రామాల ప్రచారంచేసి దీనికి శుభసందేశాలను సంపాదించాలని కోరారు. ఈ సంఘం హైదరాబాదులో జరిగే యీ ఉత్సవాలనిమిత్తం (జూలై ఆఖరువారంలో) ఆలీదారీఖాన్, డి. నాగేశ్వరరావు (ఆంధ్రా స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు) కార్యదర్శి జనార్దనరెడ్డి, చౌదరి రాజేశ్వరరావు (యువజనసమాఖ్య కార్యదర్శి) లను ఎన్నుకున్నారు. వారితోపాటు శ్రీ కె. రాజగోపాలరావును విజయనగరానికి చెందిన సంపత్కుమారి బృందాన్ని కూడా ఆహ్వానించాలని నిర్ణయించుకున్నారు. ప్రొఫెసర్ అక్బర్ మరణానికి యీ సమావేశం ఒక సంతాప తీర్మానం చేసింది.

మెట్రిక్ తూకాలు

హైదరాబాద్, జూన్ 24: మెట్రిక్ తూకాలను కేంద్రప్రభుత్వ ఆదేశాన్ననుసరించి ఏప్రిలు ఒకటినుంచీ ఆంధ్రలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం వున్న తూకాలతో నే ఏప్రిలు 63 వరకూ గడుపుకోమని ఆంధ్రను కేంద్రం కోరినట్లు తెలుస్తోంది.

టి. ఎస్. ఎల్. సి.

హైదరాబాద్, జూన్ 24: సీనియరుగ్రేడ్ క్లర్కు టీచర్ల పదోతరగతిమార్కు టి. ఎస్. ఎల్. సి. ప్రిలిమినరీ పరీక్షలు సెప్టెంబరు 25 నుంచి 27 వరకూ జరుగుతాయి. జూలై 10 లోగా పరీక్షకుగుంటు చెల్లించాలి.

21 జూలై వరకూ ఒకరూపాయి అదనంగా ఫైనుతో రుసుం అంగీకరిస్తారు. 16 లోగా లేదా 26 లోగా ఆ పదవ రాష్ట్రాన్నిబట్టి వీరి దరఖాస్తులు పరీక్షల కమిషనరీకు చేరాలి.

ఇరిగేషన్ మంత్రి అలగేశన్

హైదరాబాద్, జూన్ 23: కేంద్ర విద్యుచ్ఛక్తి నీటిపారుదలశాఖ సహాయ మంత్రి శ్రీ అలగేశన్ జూన్ 27 న యిక్కడకు వచ్చి యిక్కడ్నుంచి నాగార్జునసాగర్ వెళ్తారు. తిరిగి 28 న హైదరాబాద్ వచ్చి విమానంలో జూన్ 30 న మద్రాసు వెళ్తారు.

హుమయూన్ కబీర్

హైదరాబాద్, జూన్ 23: శాస్త్ర పరిశోధన సాంస్కృతి శాఖల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ జూలై 11 న హైదరాబాద్ వస్తారు. ఆయన కర్ణాటక సాహిత్య సంస్థలన్నిటి సందర్శిస్తారు.

రైల్వేల ప్రణాళికాలక్ష్యాల సాఫల్యానికిపనివారితోడ్పాటు

రైల్వే ఉద్యోగుల జీతాల సమాఖ్య వార్షికసభలో మంత్రి స్వరణ్ సింగ్ విజ్ఞప్తి

జైపూర్, జూన్ 24: దేశం స్వతంత్రమైన పిమ్మట రైల్వేలు క్రొత్త భాగ్యతలను నిర్వర్తించవలసి వస్తున్నదనీ, రైల్వేల ప్రణాళికాలక్ష్యాల సాఫల్యతకు యూనియన్లు, ఫెడరేషన్లు తోడ్పడాలనీ రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

రైల్వేలలోని వివిధశాఖలలోను పని చేస్తున్న 11½ లక్షల మంది పనివారు తమ విధులను ఎంతో శక్తివంతంగాను సమర్థంగాను నిర్వర్తిస్తే రైల్వేలు అంతేసమర్థంగా పనిచేస్తాయని రైల్వే పనివారల జాతీయ సమాఖ్య ఆరవ వార్షిక సమావేశానికి నేడిక్కడ ప్రారంభోత్సవం జరుపుతూ రైల్వేమంత్రి స్పష్టం చేశారు. రైల్వేలు ఎంతో సమర్థవంతంగా పనిచేసేది, రైల్వే పనివారల శక్తిసామర్థ్యాలపై ఆధారపడి ఉంటుందంటూ రైల్వే పనివారు తమ సామర్థ్యాన్ని పెంపొందింపచేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో యూనియన్లు నిర్దిష్టమైన పాత్రను నిర్వహించగలవన్నారు.

రైల్వేలలో పది సంవత్సరాల నాటికంటే యిటీవల ఉత్పత్తి బాగా వృద్ధి చెందింది.

గత పందసంవత్సరాల కాలంలో సాధించినదంతా వచ్చే అయిదేళ్లలోను సాధించటానికి కృషి జరుగుతున్నది అంతా సమైక్యంగా యత్నిస్తే తప్ప రైల్వేల లక్ష్యాలను సాధించటం సాధ్యంకాకపోవచ్చు మూడవ ప్రణాళిక, రైల్వేలమీద మహా తరిమైన బాధ్యతను ఉంచింది. ప్రతిరంగంలోను అభివృద్ధి కార్యక్రమాల అవసరాలను రైల్వేలే తీర్చవలసి ఉంది.

"దేశంలోని వివిధ సంస్థలలోను రైల్వే సంస్థ పెద్దది. అలాంటప్పుడు రైల్వే పనివారు కుల, మత, రాష్ట్ర భాషా విభేదాలకు అతీతమైన జాతీయ దృక్పథాన్ని పెంపొందించుకునే పక్షంలో, జాతీయతను దోహదం కలిగించగల ఒకవిధమైన వాతావరణాన్ని కల్పించటానికి ఎంతో అవకాశం ఉంటుంది." అని రైల్వేమంత్రి చెప్పారు.

ప్రమాదాలను బాగా తగ్గించవలసిన అవసరాన్ని ఉద్ఘాటిస్తూ యీ ప్రమాదాలను నివారించటానికి రైల్వే పనివారు ఎక్కువ జాగ్రత్తగా మెలగాలన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా మాజీ కేంద్రమంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ప్రభృతులు గూడా ప్రసంగించారు.

భువనపల్లి అగ్నిప్రమాదం

తాడేపల్లి గూడెం, జూన్ 21: ఇక్కడికి 15 మైళ్ళలోని భువనపల్లి గ్రామంలో ఈనెల 18 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి 170 ఇళ్లు, 4 పేల బస్తాల పట్టు దగ్ధమైపోయాయని, సమాచారం 4 లక్షల నష్టము సంభవించి వుండవచ్చునని తెలుస్తున్నది. (స్వ. వి.)

గుడివాడ వకీలు మృతి

హైదరాబాద్, జూన్ 25: ఇక్కడికి 8 మైళ్ళ దూరంలోని హయత్‌నగరి పిమీపంలో నిన్న విజయవాడనుండి వస్తున్న కారు కొల్వాలో పడిన ఫలితంగా గుడివాడ వాస్తవ్యులైన వకీలు శ్రీ పట్టాభిరామచౌదరి అక్కడికక్కడే మరణించారు. గాయపడిన మరో ముగురిని ఉస్మానియా ఆస్పత్రికి తెచ్చి చికిత్స చేస్తున్నారు.

గాయపడినవారు: శ్రీ లింగయ్య చౌదరి (గుడివాడ వకీలు), శ్రీ కృష్ణమూర్తి, శ్రీ మధుసూదనరావు. ఆయన కృష్ణాజిల్లా పరిషత్తుఅధ్యక్షుడు శ్రీ ఎం. అంకినీడుగారి సోదరుడు.

భూస్వాధీనపు బిల్లు తెలంగాణాకు విస్తృతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24: భూస్వాధీనపు [illegible] బిల్లు (సెంట్రల్ ఆక్ట్ 18: 1885) తెలంగాణా ప్రాంతానికి కూడా విస్తరింపజేసే బిల్లు ఆంధ్రా గెజెట్ ప్రకటించింది. దీనిని ఆంధ్ర శాసనసభలో ప్రవేశపెడతారు.

ఇరియన్ విమోచనకు ఇంకొక సైనిక బృందం

దక్షిణ కోస్తాలో దిగినట్లు డచ్చి అధికార్ల ప్రకటన

హాలిండియా, జూన్ 24: ఇండోనీషియా గాలినుమ్మటపు సైనికుల బృందం మరొకటి సమీప ఇరియన్ దక్షిణ కోస్తాలోని మెరాక్ పట్నం సమీపంలో దిగిందని డచ్చి అధికార్లు నేడు ప్రకటించారు.

ఆస్ట్రేలియా అధీనంలో వున్న పాపువా సరిహద్దుకు సుమారు 40 మైళ్ళలో మాత్రమే వున్న ఆ ప్రదేశానికి వెంటనే అదనపు బలగాలను పంపినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ క్రొత్త బృందంలో ముత్తం 5 బృందాలు ఆకోస్తాలో వివిధ ప్రదేశాలలో వున్నట్లు అవుతుంది. ఈ క్రొత్త బృందంలో ఎంతమంది సైనికులు వున్నదీ నిశ్చయంగా తెలియలేదు కాని రెండుమూడు విమానాలు వచ్చినట్లు చెబుతున్నారు కొంటెట్టి నూరుమంది పైచిలుకు సైనికులు వుండి వుండవచ్చునని అంటున్నారు.

ఇరియన్ సమస్యపై సంప్రతింపులు ప్రారంభానికి ప్రయత్నం జరుగుతున్న సమయంలో ఈ గుంపు ప్రవేశం చర్య జరిగింది. అధ్యక్షుడు సుకర్నో సంప్రతింపులు తిరిగి ప్రారంభించటానికి పెట్టిన షరతులలో చాలా వాటికి డచ్చి ప్రభుత్వం ఒప్పుకొన్నది. దానికి శ్రీ సుకర్నో ఇచ్చిన సమాధానం ఇదే. అని డచ్చి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

శ్రీ సంజీవయ్యకు గవర్నర్ విందు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 25 అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యకు గవర్నర్ శ్రీ భీమసేన సచార్ నిన్న ఉదయం రాజభవన్‌లో కలుసుకున్నారు. కాంగ్రెసు అధ్యక్షులు గౌరవార్థం గవర్నర్ రాజభవన్‌లో విందు చేశారు.

* * *

భారత ప్రభుత్వ సమాచార ప్రధాధికారి శ్రీ ఎం. ఎల్. భిరద్వాజ్, శ్రీమతి భిరద్వాజ్, శ్రీమతి బి. కె. కాల్‌గార్లు నిన్న ఉదయం రాజభవన్ నుండి వెళ్లిపోయారు.

యుద్ధప్రమాదంతొలగనందున రష్యా రక్షణపటిష్ఠ అభివృద్ధికృషి

క్రుశ్చేవ్ వెల్లడి: జర్మనీ శాంతి ఒప్పందంవల్ల రాగలపరిణామాలపైపాశ్చాత్యులహెచ్చరిక

బుఖారెస్ట్, జూన్ 5, 25:

పెట్టుబడిదారీ రాజ్యాలలోని దూరదృష్టికల రాజనీతిజ్ఞులు పాశ్చాత్య రాజ్యవర్గాలమధ్య సుహృద్భావ అవశ్యకతను మరింతగా గ్రహించుతున్నారని సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ నిన్న నిక్కడ ఒక బహిరంగ సభలో పేర్కొన్నారు.

యుద్ధప్రమాద మింకా తొలగిపోలేదని, అందుచేతనే రష్యా తన రక్షణ పాటవాన్ని పెంపొందించుకొనక తప్పడం లేదని కూడా ఆయన అన్నారు.

ఇక్కడి క్రీడాంగణంలో జరిగిన పెద్ద సమావేశంలో దాదాపు 80,000 మంది ప్రజలు పాల్గొన్నారు.

జర్మనీసమస్యపరిష్కారానికి సోవియట్ రష్యా కృషిచేస్తున్నదీ అంతే పస్తుత పరిస్థితి చిరకాలం కొనసాగవచ్చునే "అర్థమెక్కడా లేదని శ్రీ క్రుశ్చేవ్ అన్నారు.

జర్మనీ, బెర్లిన్ సమస్యలపై చర్చలను పాశ్చాత్యులు జాప్యాలు సద్వినియోగం చేసుకొనవలసి సోవియట్‌రష్యా, మరికొన్ని రాజ్యాలు జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్‌తో (తూర్పుజర్మనీ) శాంతి ఒప్పందానికి చేసుకొనగలవని, ఇందువల్ల కలుగగలఫలితాలు చవిచూసేందుకు పాశ్చాత్యులు సిద్ధపడవలసి ఉంటుందన్నారు.

శ్రీ క్రుశ్చేవ్ తన ప్రసంగంలో ఇటీవల తూర్పుఐరోపా ఆర్థిక సహకార సంస్థ చేసిన నిర్ణయాలనుగురించి ప్రస్తావించారు. అవి మొత్తం పోలిస్టు రాజ్యాల అభ్యుదయానికి దోహదమివ్వగలవని సోవియట్ ప్రధాని వాక్రుచ్చారు. చిన్న, పెద్ద పోలిస్టు రాజ్యాం సమాభ్యుదయానికి పాటుపడుతున్న కృషిని ఆయన సమీక్షించారుకూడా.

చైనాతో వివాద పరిష్కారం

ముఖాముఖి చర్చలు జరపాలని శ్రీ జయప్రకాశ్ సూచన

పాట్నా, జూన్ 22: భారత_చైనా సరిహద్దు వివాదం ముఖాముఖి చర్చల ద్వారానే పరిష్కారం కావాలని, యుద్ధానికి పన్నుదుమాలనే సూచన, పెద్దలేదనితక్కువ అనిపిస్తుందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అభిప్రాయపడ్డారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పత్రికా కాలేజీకుర్రవాళ్లతో హిందీలో మాట్లాడుతూ, గాంధీ అనేమాటకు పంచాయితీ అనేపదాన్ని హిందీలో ఉపయోగించారు.

సరిహద్దు తగాదాకు సైనికచర్య తుల్యులు సిద్ధపడవలసి ఉంటుందన్నారు.

శ్రీ క్రుశ్చేవ్ తన ప్రసంగంలో నిన్న మొదటి, చివరి వాక్యాలుమాత్రం చదివారు. మధ్యవంతా గుమేనియన్ దుబాసీ చదివారు.

శ్రీ క్రుశ్చేవ్ తన ప్రసంగంలో ఇటీవల తూర్పుఐరోపా ఆర్థిక సహకార సంస్థ చేసిన నిర్ణయాలనుగురించి ప్రస్తావించారు. అవి మొత్తం పోలిస్టు రాజ్యాల అభ్యుదయానికి దోహదమివ్వగలవని సోవియట్ ప్రధాని వాక్రుచ్చారు. చిన్న, పెద్ద పోలిస్టు రాజ్యాం సమాభ్యుదయానికి పాటుపడుతున్న కృషిని ఆయన సమీక్షించారుకూడా.

మీ ఆరోగ్యపు కాలమేరు

తన్యాగుటిటిలము

S. V. Sanskrit High School కు అనుబంధముగా నున్నదు కన్యాగురుకులములో బాలికల తరగతులకు స్త్రీలవద్ద నుండి జూన్ 15 వ్యాగ్రములకు 1-7-62 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. సైన్సు బి. యిడి. 2. లెఖలు బి. యిడి. 3. పోషియల్ బి. యిడి. 4. హిందీ పండితు. 5. సంస్కృతి పండిత్. 6. మ్యూజిక్ టీచరు. 8. కాకంపర్యేగ్రేసు టీచరు.

సర్వీసు గలిగినవారికి ప్రాధాన్యత చూపబడును. ట్రయింగు పూర్తి లేనిచో అప్రెంటిస్ గా నియమింపబడుదురు. ఒకరికి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఓరియంటల్ స్కూల్సు, తెలంగాణ సంపర్కము.

D. G. వేంకటేశ్వరస్వామి
కరస్పాండెంటు, S. V. హైస్కూలు,
శ్రీ వ్యాసాశ్రమము,
(Via) యస్.కోట, చిత్తూరుజిల్లా.
తేదీ : 19-6-62.

శ్రేష్ఠమైన
గోధుమ
పిండి
సెంచరీ
ప్రై. అండ్. మాన్యు. కం. లి.
బొంబాయి వారిచే
తయారుచేయబడినది
ప్రతిగింజను శుద్ధపరిచి
సెంచరీయొక్క పెద్దు
ఉన్నదా అని చూడండి
NPS/CH 93
రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు

తెల్లమచ్చల (బొల్లి) వ్యాధికి ఉచ్చనంవ్యాధులకు మాత్రోసంప్రదించండి. ఆయుర్వేదవైద్యశ్రీ కె. ఎం. పండిత్, వీరరత్న ఫార్మసీ, Z-118, గ్రెయిస్ బజార్, సిటి మార్కెటు, పి. బి. నెం: 11, బెంగళూరుసిటి.

కావలెను

1963 ఫొటోఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవంగల యేజంట్లు కావలెను. (80 డిజైనులకు పైగా). చక్కని కమీషను, పటములు డీలర్లు వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి. The Graphic Arts, P. B. 127, Sivakasi.

కావలెను

స్వదేశంగా తయారైన ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఏజంట్లు కావలెను:
SRI KALA TRADERS,
Post Box No. 119,
SIVAKASI.

తిరుపతి వ్యవసాయ కళాశాల, బాపట్ల వ్యవసాయ కళాశాలలలో 1962 లో అగ్రికల్చర్ ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులో (ఇంటిగ్రేటెడ్ బి. యస్. సి. (అగ్రి) డిగ్రీ కోర్సు మొదటి సంవత్సరం) ప్రవేశం.

పైన తెలిపిన రెండు కళాశాలలలో అగ్రికల్చర్ - ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులో (ఇంటిగ్రేటెడ్ బి. యస్ సి-అగ్రి-డిగ్రీ కోర్సు మొదటి సంవత్సరం) చేరడానికి ఈ క్రింది అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రిన్సిపాల్, వ్యవసాయ కళాశాల, బాపట్ల గుంటూరుజిల్లాకు ఒకరూపాయి చెల్లించిగాని, మనిఆర్డరుద్వారా పంపించిగాని, దరఖాస్తుఫారాలను, ప్రాస్పెక్టస్‌ను పొందవచ్చు. తిపాలాబిళ్ళలు, పోస్టలు ఆర్డర్లు, స్వంతి చిరునామాగల కవర్లు అంగీకరింపబడవు. పూరిచేసిన దరఖాస్తులను 16-7-62 తేదీ సాయంత్రం 5 గంటల లోపల - రెండు కళాశాలలకు - ప్రిన్సిపాల్ వ్యవసాయ కళాశాల, బాపట్లకు మాత్రమే పంపాలి.

అర్హతలు : అభ్యర్థులు 1. ఆంధ్ర లేక శ్రీవేంకటేశ్వర లేక ఉస్మానియా లేక మద్రాసు లేక అన్నామలై లేక వియోతరగుర్తింపబడిన విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రీ-యూనివర్సిటీ పరీక్షలో యీ క్రింది సైన్సు సబ్జెక్టులలో ఉత్తీర్ణులై వుండాలి.

అ. ఫిజికల్ సైన్సు
ఆ. బయోలాజికల్ సైన్సు
ఇ. అగ్రికల్చరల్ మరియు ఏదైన ఒక అర్ట్స్ సబ్జెక్టు. లేక

2. హైదరాబాదులోని సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు నిర్వహించిన హయ్యర్ సెకండరీ (మల్టీపర్పస్) స్కూల్ సర్టిఫికెట్ పరీక్షలో పైన తెలిపిన సబ్జెక్టులలో ఉత్తీర్ణులై వుండాలి. లేక

3. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ పరీక్షల కమిషనర్‌కు చెందిన జాయింట్ సెక్రటరీ నిర్వహించిన హయ్యర్ సెకండరీ మరియు మల్టీపర్పస్ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పబ్లిక్ పరీక్షలో పై 1 వ పేరాలో తెలిపిబడిన సబ్జెక్టులతో ఉత్తీర్ణులై వుండాలి. లేక

ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు దానికిసమానంగా గుర్తించిన మరేదైనా పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి.

ప్రిన్సిపాల్
వ్యవసాయ కళాశాల, బాపట్ల.

విశాఖపట్నం జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు

పరిశీలించిన పరిపాలనా సంఘం స్థాయిలో పరిశీలింప

జూస్తానని కేంద్రమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి హామీ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జూన్ 22: విశాఖపట్నం జిల్లా గుండా ప్రవహించే 5 వరుసలపై ఇరిగేషన్ ప్రాజెక్టుల అమలు జరుపవలసివుంది. తాండవనది ఇరిగేషన్ ప్రాజెక్టు, వరాహనదిపై నిర్మించే ప్రాజెక్టుల విషయాన్ని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి సంఘం స్థాయిలో సైనా లేక ప్రణాళికాసంఘం స్థాయిలో సైనా పరిశీలింపజూస్తానని కేంద్ర సమాజ వికాస, సహకారశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నిన్న సూర్యనారాయణపురం బహిరంగసభలో హామీ యిచ్చారు.

కోటఉరట్ల బ్లాకులలో సాంఘిక సంక్షేమ పథకంక్రింద నిర్మించబడిన హరిజనగ్రామం సూర్యనారాయణపురం. కోటఉరట్ల పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు సభకు అధ్యక్షుడుగా వహించారు. జిల్లాలో పర్యటిస్తున్న ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వెంట కలెక్టరు శ్రీ పి. బి. రత్నం వున్నారు.

1958 లోనే శంకుస్థాపన జరిగినా 'తాండవ ఇరిగేషన్ పథకం' అమలు యింకా పూర్తిగాక వున్నదని, రు 15 లక్షలు ఖర్చువేసిన తరువాత ప్రాజెక్టు పని నిలిపివేయబడినదని శ్రీ బి. ఎస్. మూర్తి అన్నారు. హరిజనులకు ఎక్కువ కార్యక్రమాలు సమకూర్చేందుకుగాను అవి సరైన పథకాలు, ప్లానులు తయారు చేసి తమకు అందజేయమని బ్లాకు అధికారులకు చెప్పారు. ఈ విషయంలో వారికి సహాయం లభించేట్లు చూస్తానని మంత్రి హామీయిచ్చారు.

అంతకుముందు ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి పంచాయితీ అధ్యక్షుడు శ్రీ చిటికెల బాపన్నగారి ప్రదర్శనాత్మక వ్యవసాయక్షేత్రము, బ్లాకు ఋణసహాయంతో త్రివిధ పాఠశాల, కోళ్ళ పెంపక విభాగం, స్కూలు, హాస్పిటల్ సందర్శించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ

ఎగువసిలేరు హైడ్రోఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

పనిపేరు : గుంటూరు జిల్లా నరసరావుపేట తాలూకాలో త్రవ్వకములు

పై నుదహరించిన పనులకుగాను టెండర్లు తీసుకొనుటకు నిర్ణయింపబడిన తేదీ 25-6-62 నుండి 4-7-62 వరకు పొడిగింపబడినది. మిగిలిన వివరములు 1, 2 తేదీల పత్రికలలో ప్రకటించినట్లుగానే యుండును.

(సం) కు. రామబ్రహ్మం,
సూపరింటెండింగు ఇంజనీరు,
ఎగువ సిలేరు హైడ్రోఎలెక్ట్రిక్ స్కీం.
టెలిగ్రాములు : "SEELENGER", Chintapalli.
"SEELENGER", Visakhapatnam.

ఆగ్నేయ రైల్వే

అమ్మకము నోటీసు

ఇందుమూలంగా ప్రకటించడ మేమనగా రాయఘడ మరియు పార్వతీపురం స్టేషనులలో ఎవరిచే కోరబడని మరియు ఎవరికి సంబంధములేక పడివున్న వస్తువులు 21-7-62 మరియు 28-7-62 ఉ॥ 8 గంటలకు ఆయా స్టేషనులలో వేలమురూపేణా అమ్మబడును.

రాయఘడవద్ద 1. 20-9-60 న సాల్ట్ కోటార్సునుండి వచ్చిన ఒకపెట్టె ఎలెక్ట్రిక్ బల్బులు. (2) 7-11-60 న మార్కాపురంరోడ్డునుండి వచ్చిన 3 పలక (స్లేట్) కట్టలు.

పార్వతీపురంవద్ద : 1. 5-6-60 న సేలంనుండివచ్చిన 2 పెట్టెలుఓటోమాట్లు. (2) 13-10-60 న గ్వాలియర్ నుండి వచ్చిన ఒకపెట్టె బిస్కట్లు. (3) 1-10-60 న బాలాసోర్ నుండి వచ్చిన ఒక గోనెసంచి ఇనుపతూనికలు. (4) 16-12-60 న న్యూఢిల్లీనుండి వచ్చిన ఒకబస్తా ఇనుపరైల్సు. (5) 10-11-60 న వాడీబందరు నుండి వచ్చిన ఒకబస్తా కెల్లపాడరు. (6) 20-9-60 న పాలిమూర్ నుండి వచ్చిన ఒకగోనెట్ట ఇనుపపాన్సు. (7) 19-10-60 న మార్కాపూర్ రోడ్డు నుండి వచ్చిన ఒకపట్ట (స్లేట్స్) పలకలు. (8) 13-10-60 న కౌన్పూర్ నుండి వచ్చిన రెండుడబ్బాల ఆవనూనె. (9) 25-2-60 న లాల్ కిషూర్ రోడ్డునుండి వచ్చిన ఒకబస్తా నువ్వులగింజలు. (10) 9-2-61 న ఆర్మీనియన్‌ఘాట్ నుండి వచ్చిన ఒకపెట్టె మరియు ఒకబస్తా ఇనుప రైల్సు. (11) 27-2-60 న కైత్వార్ నుండి వచ్చిన ఒకబస్తా ఎర్రమన్ను.

పేలంలో పాల్గొనదలచువారు సకాలమునవచ్చి హాజరుకావలెను.

పేలం షరతులు, నిబంధనలు ఇందుకు సంబంధించిన స్టేషనుమాస్టరులవద్దనుండి తెలుసుకొనవచ్చును.

డిస్ట్రిక్టుకమర్షియల్ మానేజరు, వాల్తేరు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలతో మైసూరు సరిహద్దు వివాదాలు

త్వరలో పరిష్కరించుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రకటన

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జూన్ 22: మహారాష్ట్ర జరుగుతున్నటువంటి రాజకీయాందోళనలు లేకుండా ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసురాష్ట్రాలతో సరిహద్దు వివాదాలను మైసూరు త్వరలో సూటిగా తనంగా పరిష్కరించుకుంటుందని మైసూరు నూతన ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నే డిక్కడ చెప్పారు.

వివాదగ్రస్థమైన సరిహద్దు ప్రాంతాలలోని బుల్సాన్, నిప్పాణి, కార్వార్, బీదర్ లలో భాషా అల్పసంఖ్యాక వర్గాలవారికి అవసరమైన సౌకర్యాలను, అవకాశాలను మైసూరు ప్రభుత్వం కల్పించలేదని స్వార్థచింత కల కొన్ని పార్టీలు చేసిన ఆరోపణలు చాలా హాస్యాస్పదంగా వున్నవంటూ, భాషా అల్పసంఖ్యాక వర్గాలవారికి మైసూరు కంటే ఎక్కువగా సౌకర్యాలు కల్పించామని చెప్తూ కోని రాష్ట్రప్రభుత్వ చేదీలేదని శ్రీ నిజలింగప్ప చెప్పారు. భాషా అల్పసంఖ్యాక వర్గాలవారికి మైసూరుప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని హామీ యిచ్చారు.

వివాదగ్రస్థమైన పై సరిహద్దు ప్రాంతాలకు చెందిన ప్రముఖ వ్యాపారస్థులు నూతన ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తమ ప్రాంతాల శీఘ్రాభివృద్ధికి రోడ్లు వేయటము, తక్కువ ఋణాలు యివ్వటలాంటి సౌకర్యాలను మైసూరు ప్రభుత్వం కల్పించాలని వ్యాపార ప్రముఖులు ముఖ్యమంత్రిని కోరారు.

శ్రీ నిజలింగప్ప తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

ఇంతవరకు కర్ణాటక ప్రాంతాలు చాలా వెనుకబడి వున్నవి. ఆ ప్రాంతాలు అన్నిరంగాలలో పురోగమించడానికిది సమయం. మహారాష్ట్ర సరిహద్దున భాషా అల్పసంఖ్యా వర్గాలవారిని మైసూరు ప్రభుత్వం సరిగా చూడటము లేదన్న ఆరోపణ సత్యదూరమైనది. ఆ ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు, నీటిసరఫరాకు ఉద్దేశించిన పథకాలు మంజూరైనవి. సంఘవ్యతిరేకశక్తులను ప్రచారాలను అదుపులో పెట్టాలి."

బస్సు గోతిలో పడి 23 మందికి గాయాలు

కూన్సీ, జూన్ 21: మధ్యప్రదేశ్ బస్సొకటి మంగళవారంనాడు సీతాలి రైల్వే స్టేషన్ సమీపంలో ఒక గోతిలో పడినందున 23 మంది గాయపడ్డారని వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని పేడీచటికి వార్త చేరింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం: పోస్టు గ్రాడ్యుయేట్, ఆనర్స్ ఫలితాలు

వాల్తేరు, జూన్ 23 : 1962 ఏప్రిల్ మాసంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు జరిపిన ఆనర్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ పరీక్షలలో క్రింది నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

బి. ఎ. ఆనర్స్.

పార్టు 2

(న్యూ, ఓల్డు రెగ్యులేషన్స్)

తెలుగు.

ప్రథమశ్రేణి : 321 మాత్రము.
ద్వితీయశ్రేణి : 345 మాత్రము.
తృతీయశ్రేణి : లేరు.

ఎం. ఎ.

తెలుగు (ప్రీవియస్)

467 68 69 70 71 72 73 74 75 77 78 79 80 81 82 83 84 85 86 మరియు 87.

476 వ నెంబరు విద్యార్థి ఫలితము తరువాత ప్రకటించబడును.

ఫైనల్

ప్రథమశ్రేణి : 606 08 10 మరియు 14.
ద్వితీయశ్రేణి : 605 07 09 11 12 13 15 మరియు 17.
తృతీయశ్రేణి : లేరు.

బి. ఎస్. సి. (ఆనర్స్)

(న్యూ, ఓల్డు రెగ్యులేషన్స్)

ఫిజిక్స్ మెయిన్

ప్రథమశ్రేణి : 839 43 47 51 83 మరియు 87.
ద్వితీయశ్రేణి : 849 50 52 82 84 85 మరియు 88.
తృతీయశ్రేణి : 838 45 48 మరియు 86.

బి. ఎస్‌సి. ఉత్తీర్ణతకు అర్హులు : 846 మాత్రము.

844 నెంబరు అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటించబడును.

బోటనీ (మెయిన్)

(న్యూ రెగ్యులేషన్స్ మాత్రం)

పరీక్షకు కూర్చున్న 861 వ నెంబరు విద్యార్థి ఒక్కరూ ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

పార్టు 2 (న్యూ, ఓల్డ్ రెగ్యులేషన్స్) జువాలజీ (మెయిన్)

ప్రథమశ్రేణి : 863 మరియు 894.
ద్వితీయశ్రేణి : 862 64 మరియు 65.
తృతీయశ్రేణి : 893 మరియు 895.

ఎం. ఎస్‌సి.

బ్రాంచి 1—ఫిజిక్సు (ప్రీవియస్)

912 13 14 15 16 17 19 మరియు 20.

జర్మన్‌లో జరిపిన పరీక్షల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

(ఫైనల్)

ప్రథమశ్రేణి : 1020 21 22 24 27 30 32 33 34 36 37 39 41 42 మరియు 44.
ద్వితీయశ్రేణి : 1029 38 మరియు 40.

1023 25 26 28 31 35 మరియు 43 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

బ్రాంచి 2 కెమిస్ట్రీ (ఫైనల్)

ప్రథమశ్రేణి : 1048 51 55 59 61 63 65 66 67 మరియు 68.
ద్వితీయశ్రేణి : 1047 49 52 5354 54 56 57 60 62 మరియు 64.

1050 58 69 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

బ్రాంచి 3 బోటనీ (ప్రీవియస్)

943 49 50 52 53 54 55 56 57 58 మరియు 60.

951 59 61 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

బ్రాంచి 3-బోటనీ

(ఫైనల్)

ప్రథమశ్రేణి : 1083 మరియు 86.
ద్వితీయశ్రేణి : 1070 72 73 74 75 77 78 79 80 81 82 84 85 87 మరియు * 89.

జర్మన్‌లో పరీక్షా ఫలితం తరువాత ప్రకటించబడును.

1071 నెంబరు అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటించబడును.

బ్రాంచి 4 జూవాలజీ

(ప్రీవియస్)

962 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 మరియు 80.

జర్మన్‌లో పరీక్షా ఫలితం తరువాత ప్రకటించబడును.

(ఫైనల్)

ప్రథమశ్రేణి : 1090 93 1110 మరియు 1111.
ద్వితీయశ్రేణి : 1091 92 94 95 96 97 99 1100 01 04 05 06 07 08 మరియు 09.

ఎం. ఎస్. సి. (టెక్)

(న్యూ రెగ్యులేషన్స్)

అప్లైడ్ ఫిజిక్స్-పార్టు 1

1204 06 07 08 09 10 14 మరియు 18.

1203 05 19 20 నెంబర్ల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

పార్టుస్ 1, 2

ప్రథమశ్రేణి : 1221 22 23 24 25 27 28 మరియు 34.
ద్వితీయశ్రేణి : 1235 మాత్రము.
పార్టు 2 లో ఉత్తీర్ణులు : 1229 మాత్రమే.

1230 1232 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

ఎకనమిక్స్, జియాలజీ మేనేజమెంటు పరీక్షా ఫలితాలు తరువాత ప్రకటించబడును.

ఎం. ఎస్‌సి. (టెక్)

(ఓల్డు రెగ్యులేషన్స్)

పరీక్షకు కూర్చున్న 1236 నెంబరు ఏకైక విద్యార్థి ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.

హిందీ పండితుల ట్రైనింగ్ సర్టిఫికెట్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 22 : 1962 మేలో జరిగిన హిందీ పండితుల ట్రయినింగ్ సర్టిఫికెట్ పరీక్షలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు పాసైనారు.

హిందీ పండితులు

(కొత్త పథకము)

మొదటి తరగతి: ఎవరూలేరు.
రెండవ తరగతి: 23 28 42.
మూడవ తరగతి: 1 5 టు 10 15 17 టు 21 24 టు 27 29 టు 33 35 36 38 టు 40.

ప్రాక్టికల్సులో మాత్రం: 12 టు 14 16 22 34 37 41.

హిందీ పండితులు

(పాతపథకము)

మొదటి తరగతి, రెండవ తరగతి ఎవరూ లేరు.

మూడవ తరగతి: 49 టు 52 54 56 57 59 63 64 68 71.

పార్టు 1 లో పాసైనవారు: 43 టు48 53 55 58 61 65 టు 67 72 టు 75 77.

పార్టు 2 లో ఎవరూ పాసుకాలేదు.

అంధులకు శిక్షణలో సీనియర్, జూనియర్ పరీక్షలు

హైదరాబాదు, జూన్ 22 : ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైనారు.

అంధుల బోధనకు సీనియర్ డిప్లొమా

ప్రాక్టికల్సు—మొదటి తరగతి : 3 4 5.
రెండవ తరగతి : 1 2.
మూడవ తరగతి: లేరు.
థీరీ—మొదటి తరగతి : 3.
రెండవ తరగతి : 1. 5.
మూడవ తరగతి: 4 2.

జూనియర్ డిప్లొమా

ప్రాక్టికల్సు—మొదటి తరగతి: 1 2 5.
రెండవ తరగతి : 3 4.
మూడవ తరగతి: లేరు.
థీరీ—మొదటి తరగతి : లేరు.
రెండవ తరగతి : 2.
మూడవ తరగతి : 1 3 4 5.

క్రీడలు

లార్డ్సు టెస్టు :

తొమ్మిదివికెట్లు డేంజరోతో పాకిస్తాన్ జట్టుదీయమి

బర్కి, నసీమ్‌లచే సెంచరీ: 2-0 తో ఇంగ్లండు ఆధిక్యత

లండన్, జూన్ 23: లార్డ్సులో జరిగిన టెండవ టెస్టు మ్యాచ్‌లోకూడా ఇంగ్లండుజట్టు 7 లు చేసుకొన్నది. పాకిస్తాన్‌లో జరుగుతున్న అయిదు టెస్టు మ్యాచ్‌లలోను రెండు ఇంగ్లండు మ్యాచ్‌లు పరిసమాప్తమైనాయి.

ఇన్నింగ్స్ పరాజయాన్ని పొందగలదని భావించబడుతున్న పాకిస్తాన్ జట్టు ఆ ప్రమాదంనుంచి తప్పించుకోలిగింది. జట్టు నాయకుడు బర్కి, నసీమ్‌లు (101) చొప్పున ఒక సెంచరీ చేశారు. ఇద్దరూ బ్యాటింగ్ చాలా మందంగా ప్రారంభించి, ఆ తరువాత చాలా వేగంగా బ్యాట్ చేశారు. రెండవ ఇన్నింగ్స్ 255 పరుగులతో టీ విరామసమయానికల్లా ముగిసింది. వెంటనే ఇంగ్లండు బ్యాటింగ్ ప్రారంభించి, ఆటముగిసే వరకు వికెట్ నష్టానికి 86 పరుగులు చేసింది. అయిదురోజుల ఆటలోను ఇంకా రెండురోజులు మిగిలివున్నది.

ఆలీబేగుకు ఆహ్వానం

లండన్, జూన్ 22 :—లార్డ్సులో జులై 11 వ తేదీ నుంచి లార్డ్సులో జరిగే కేంబ్రిడ్జి అన్‌నోన్ విశ్వవిద్యాలయ క్రికెట్‌మాటలో రెండవజట్టులో ఆడవలసిందని శ్రీ అబ్బాస్ ఆలీబేగ (హైదరాబాద్) కోరబడినాడు.

క్రిందటి సంవత్సరం మాటలోకూడా శ్రీ బేగ్ పాల్గొని వున్నారు.

కాశీనాథ్

[తెలుగులో వార్తలు: ఉ॥ 7, మ॥ 1-50; సా॥ 7
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

మంగళవారం, జూన్ 26 :

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమవివరణ 7-15 సంగీతశకలం (విజయవాడనుండి రిలే) 7-30 విజయవాడవలె 8-15 హిం. వా. 8-30 డి. ఎమ్. టాగూర్ : తరిత్ వీణ 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 సుగమసంగీత్ : గోదావరీ అంగార్కర్ 1-15 సుబద్ధ సంగీత్ 1-30 వాద్యగోష్ఠి 2-00 బీచలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 వాతావరణసూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 సాహిత్యనందిని 6-30 నవరస 7-15 కన్నడశ్రోతలకు 7-30 సుగం సంగీత్ 7-45 రేడియో వారావాహిని 8-00 పుస్తకసమీక్ష 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-30 వి. భువనేశ్వరి 8-55 (ఢిల్లీనుండి రిలే) 9-15 ఉ. వా. 9-30 డి. ఎమ్. టాగూర్. తరిత్ వీణ 10-00 (విజయవాడనుండిరిలే) 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాదు (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎవలె 7-45 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

8-00 ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

మ॥ 12-30 ఎవలె 2-00 వి. భువనేశ్వరి 2-30 వాతావరణసూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎవలె 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 ఎవలె 8-00 లయవిద్యాసం 8-15 ఎవలె 9-15 ఎ. కె. సి. సటరాజన్ కాన్సర్టెట్ 9-30 హరికథ (విజయవాడనుండి రిలే) 10-00 ఎవలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని : ముక్తేవి సుందర రామదాస్ కీర్తనలు, 6-55 ప్రసారవిశేషాలు, 7-15 సంగీత శకలం, 7-30 ద్వారం దురా ప్రసాదరావు : వయొలిన్, 8-15 హిం. వా. 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమం, 1-30 లలిత సంగీతం, 2-00 వాతావరణసూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 (హైదరాబాద్ నుండి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 (హైదరాబాద్ నుండి రిలే): 8-00 ద్వారం దురా ప్రసాదరావు : వయొలిన్, 8-30 ఉత్తర్ ప్రదేశ్ కులోపరి. 8-45 ఫిల్మ్ సంగీతము, 9-15 ఎమ్. ఎల్. వసంతకుమారి, 9-30 హరికథ : కుప్పా వీరరాఘవశాస్త్రి, 10-00 మరుపబడిన మనుష్యులు: రూపకం, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుదిప్పాడిల్ గళ్ 7-00 వాద్యసంగీతం 7-10 కేటికార్యక్రమ వివరణ 7-15 వి. వా. 7-30 పి. లక్ష్మీనారాయణన్: వయొలిన్ 8-00 సుధంగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 కదంబం 1-15 వాద్యగోష్ఠి 1-50 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 వి. వార్తలు 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 బి. అచ్యుత రామన్ 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థులు (తిరుచ్చినుండి రిలే) 7-15 వి. వా. 7-30 చిత్రగానం 7-46 తిరుచ్చివలె 9-00 సంగీత మాల 9-15 రాజా చలపీ బలపీ 9-30 తిరుచ్చివలె 7-00 కవిచాల్ శేఖర్ : స్వీయకవిత 10-00 సంగీతామృతం రాధా జయలక్ష్మి 10-0 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ వలె, 7-15 సంగీత మంజరి, 7-30 ఎ వలె, 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 49.80 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళం) (తిరుచ్చినుండి రిలే), 12-30 ప్రసార సమాప్తి. 1-00 ఎ వలె, 1-40 గీతమంజరి, 2-00 మధురగీతం, 2-10 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, 6-05 ఎవలె, 6-15 కార్యక్రమ వివరణ, 6-20 ఎమ్. జయలక్ష్మి, 7-15 గోటువాద్యం: నిలయ విద్వాంసులు, 7-30 మార్కండేయ మూసిక్ అండ్ డ్రామాట్స్, 7-45 ఎ వలె, 9-15 అక్క (తమిళ) నాటకం, 9-30 బి. దొరస్వామి అయ్యంగారి : వీణ, 10-00 తమిళధారావాహిక 5 కార్యక్రమము 10-30 ప్రసార సమాప్తి.

కాంగ్రెసువాదులలో అనైక్యతకు స్వస్తి

శ్రీ సంజీవయ్య హెచ్చరిక: కోడుమూరులో బహిరంగసభ

కర్నూలు, జూన్ 23 : ప్రజలకు సుఖజీవనం కల్పించడంకోసం కాంగ్రెస్ వాదులందరూ తమ కలహాలను మరచి, ఏకమత్యంతో పనిచేయాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఈ సాయంత్రం కోడుమూరు బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

కర్నూలుకు 20 మైళ్ల దూరంలో వున్న ఈగ్రామం శ్రీ సంజీవయ్య ఎన్నికయిన నియోజకవర్గం. పేలాదినుండి హాజరయిన బహిరంగసభకు కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, శాసన పరిషత్ సభ్యులు శ్రీ ఎస్. వెంకట సుబ్బయ్య అధ్యక్షులుగా ఎన్నికకడం, కార్మికులకు, వెనుకబడినప్రజలకు మార్గదర్శకుడుగా, వారందరూ కాంగ్రెసులో చేరిపోవడానికి అవకాశాన్ని కల్పిస్తుందని తెలియజేశారు.

పేదప్రజల మార్గదర్శకుడుగా శ్రీ సంజీవయ్య సామ్యవాదసమాజ నిర్మాణానికి లక్ష్యంకుద్దితో అవిరళకృషి చేయగలరని ప్రశంసించారు.

శ్రీ సంజీవయ్య నిన్న 22 గ్రామాలలో పర్యటించి, బహిరంగసభలలో ఉపన్యసించారు. చాలాచోట్ల ప్రజలు ఆయనకు విజ్ఞాపనపత్రాలు సమర్పించారు.

ఉత్తీర్ణులైనారు.

అంధుల బోధనకు సీనియర్ డిప్లొమా

ప్రాక్టికల్సు—మొదటి తరగతి : 3 4 5.
రెండవ తరగతి : 1 2.
మూడవ తరగతి: లేరు.
థీరీ—మొదటి తరగతి : 3.
రెండవ తరగతి : 1. 5.
మూడవ తరగతి: 4 2.

జూనియర్ డిప్లొమా

ప్రాక్టికల్సు—మొదటి తరగతి: 1 2 5.
రెండవ తరగతి : 3 4.
మూడవ తరగతి: లేరు.
థీరీ—మొదటి తరగతి : లేరు.
రెండవ తరగతి : 2.
మూడవ తరగతి : 1 3 4 5.

కాశ్మీర్ పట్లు అమెరికా ద్వంద్వ విధానం

రాజ్యసభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 23: కాశ్మీర్ విషయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వవైఖరిని నేటి రాజ్యసభా సమావేశంలో పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

విదేశీవ్యవహారాలపై జరిగిన చర్చలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్ గుప్త ప్రపంచ న్నియుద్ధవిధానాలలో భారతీను కొన్ని విషయాలలో తివవంట త్రిప్పుకోవటం నిక అమెరికా ఒత్తిడి చేస్తున్నదనీ, కాశ్మీర్ సమస్యకు కాలదోషం పట్టిందని భారత్ సమితిలో బహిరంగంగా ప్రకటించాల్సిన సమయం వచ్చిందనీ అన్నారు.

శ్రీ పుష్పప్ప (కాం. మైసూర్) భారతవిధానాలు చర్యలు దేశప్రతిష్టను పెంపొందిస్తున్నాయన్నారు.

శ్రీ జ. యస్. పడ్నాయక్ ఉత్తర పరిహరాన్లను పటిష్టం చేయాలన్నారు. మిగ్ కొనుగోలు వ్యాపారసంబంధమైందనీ, దాని కిరదేశాలతో సంబంధం లేదనీ అన్నారు.

జనసంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయీ మిగ్ విమానాల కొనుగోలు అనుమతించి భారత్ తనకు కావలసినవాటిని ఎక్కడైనా కొనుగోలు చేయవచ్చునన్నారు. అమెరికా ధోరణి భారత స్వాతంత్ర్య సార్వభౌమత్వాలపట్ల జోక్యం కలిగించునుగనే దిగా ఉందన్నారు.

కాశ్మీర్ నుండి పాక్ దురాక్రమణ తుపపంహరించమని పాకిస్తాన్‌ను ఆదేశించటమే నుండలి కర్తవ్యమని భారత్ నిలదీంచేయాలని ఆయన అన్నారు.

శ్రీ సి. ఎన్. సుబ్బు అమెరికా బ్రైండి ధోరణులను నిరసించారు.

శ్రీ ఎం. గోవిందరెడ్డి పరిహద్దుర్తుణ పటిష్టం చేయాలన్నారు.

శ్రీ కె. భారతి, మాట్లాడుతూ పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరాచేసి నేటి పరిస్థితిని తారుమారుచేసిన అమెరికాను భారత్ మిగ్ విమానాలు కొనుగోలు చేయటాని కభ్యంతరం తెలియచేసే హక్కు లేదన్నారు.

శ్రీ బిహారీ రంజనీరామ్ భారతదేశం రెండో దాత్య సంబంధాలు త్రెంపుకొనాలనీ, అలా చేస్తే సంప్రతింపుల కవకాశం ఉండదనీ అన్నారు.

శ్రీ ఎ. డి. మణి భారత విదేశాంగ విధానాన్ని సమర్థించారు. కాశ్మీర్ పరిస్థితుల మారాయనీ, 18 ఏండ్ల క్రితపు తీర్మానాలను అమలుచేయ వీలులేదనీ భారత్ నుండలికి తెలియచేయాలన్నారు.

ప్రజా సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ గంగాశరణ్ సిన్హా ప్రసంగిస్తూ ఉభయ రాజ్యపాటములూ భారతదేశాన్ని తిట్టే విధానంనుండి తిప్పించప్రయత్నిస్తున్నాయని హెచ్చరించారు. మిగ్ విమానాల కొనుగోలు విషయంలోనూ, పాకిస్తాన్ పరిహద్దు సంప్రతింపుల విషయంలోనూ అమెరికా ద్వంద్వ విధానాన్ననుసరిస్తున్నదన్నారు. భారత్ ఎడల పాక్ అనుసరిస్తున్న వైఖరికి మరోదేశపు గుప్తహస్తం కారణమని అయన అన్నారు.

కాశ్మీర్ సమస్యను భారత్ విశ్వరాజ్యసమితికి గానివెళ్ళిన వారాలేదేశంలో కాన్ని వ్యతిరేకించినవారే కనేపలున్నారని ఇప్పుడు పరిస్థితి అంతా మారిపోయిందనీ, సమితినుండి కాశ్మీర్ సమస్యను ఉపసంహరించవలసిన సమయం ఆసన్నమైందనీ అన్నారు.

శ్రీ ఎ.ఎం.తారికీ (జమ్మూ-కాశ్మీర్) నుండలిలో కాశ్మీర్ చర్చ సందర్భంగా బిటన్ అమెరికా లనుసరించిన వైఖరి వారి ఆంతర్యాలను బయటపెట్టిందని అన్నారు. తీర్మానాన్ని వీటో చేసిన రష్యా చర్య అభినందనీయమన్నారు.

భారత్ పాకిస్తాన్ సంబంధాలు చెడటానికి కారణం అమెరికా పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేయటమేనని శ్రీ సుధీర్ ఘోష్ అన్నారు.

ఆ తరువాతి చర్చకు ప్రధాని నెహ్రూ సమాధాన మిస్తారు.

శ్రీ నిజలింగప్ప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన మైసూర్ కొత్తమంత్రివర్గం.

విశాల హైద్రాబాద్ జిల్లా కాంగ్రెసు

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయం

హైదరాబాదు, జూన్ 24: ఇవాళ ఉదయం ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో హైదరాబాద్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెసు సంఘాలను విలీనముచేసి విశాల హైదరాబాదుకు ఒక సంఘమును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశము ఈ రెండు సంఘాల విలీనమునకు అవసరమైన చర్యలు తీసుకొనే అధికారమును అధ్యక్షునికి ఇచ్చారు.

కార్యవర్గము ప్రదేశ్ కాంగ్రెసు నియమావళికి కొన్ని సవరణలను ఆమోదించి ముసాయిదా సవరణలను ఆమోదించుటకుగాను జులై 28 తేదీ సాయంత్రము 4 గంటలకు సర్వసభ్య సమావేశము జరపాలని నిర్ణయించారు. సర్వసభ్య సమావేశము హైదరాబాదులో జరుగుతుంది.

గ్రామకాంగ్రెసు సంఘాల పునర్విభజన, తాలూకా కాంగ్రెసు సంఘాల స్థానే బ్లాక్ లేదా సమితి కాంగ్రెసు సంఘాల ఏర్పాటు ఈ సవరణలలో వున్నాయి. కనీసము 76 మంది సభ్యులున్నచోట గ్రామకాంగ్రెసు సంఘాలను ఏర్పాటు చేయదలచారు. పంచాయతీ అధ్యక్షుడు కాంగ్రెసువాది అయితే పదవిరీత్యా ఆయన గ్రామకాంగ్రెసు సభ్యులవుతారు. అదేవిధముగా సమితి అధ్యక్షుడు జిల్లాకాంగ్రెసు సభ్యులౌతారు.

నేటి కార్యవర్గ సమావేశానికి వచ్చినవారిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, తదితర సభ్యులు వున్నారు.

సహకార వ్యవసాయ సంఘాల నిర్వహణ

చిన్న రైతులను, భూమిలేని పేదలనుమాత్రం ఎక్కువగా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 21: సహకారసేద్యమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

సహకారసేద్య సంఘమునకు ఈ క్రింది నిర్వచనమును ప్రభుత్వము ఆమోదించింది.

'వ్యవసాయోత్పత్తికి పుద్యోగావకాశములను, ఆదాయమును పెంపొందించే ఉద్దేశ్యముతో సభ్యులలో ఎక్కువమంది వ్యవసాయపుపని చేస్తూ భూములను రాసిచేసి, అంగబలముతో సహా సాధనసంపత్తిని సద్వినియోగము చేయుటకు ఏర్పాటే స్వచ్ఛందసంఘం సహకారసేద్యసంఘం' అని నిర్వచనము చేశారు.

వ్యవస్థా స్వరూపము

భూమిని రాసిచేయడము, బాధ్యతలను వ్యవసాయ కష్టనష్టాలభాగమును పంచుకోవడము సహకారసేద్యసంఘాల విలక్షణములనీ, ఈ లక్షణాలులేని సంఘాలను సహకారసేద్య సంఘాలనకూడదనే అభిప్రాయంతో ప్రభుత్వము ఏకీభవించి కోఆపరేటివు ఫార్మింగ్ సంఘాలను, కౌలుదారీ వ్యవసాయసంఘాలను పైలక్షణాలు కలిగిన సహకారసేద్య సంఘాలుగా మారాలని అన్నారు.

సహకారసేద్య సంఘాల నిర్మాణములో బలవంతము కూడదని కూడా ప్రభుత్వమువారు ఆదేశించారు.

ఈ సంఘాల సభ్యత్వము కమతములో గాని తదనుబంధ కార్యక్రమాలలోగాని పాల్గొనేవారి పరిమితిమై వుంటుంది. అయితే ఆరోగ్యకారణములవలన వ్యవసాయం చేయుటకు వీలులేని వారికి, ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతరగ్రామాలలో భూములున్నవారికి మినహాయింపు వుంటుంది. మొత్తము సభ్యులలో స్వంతముగా వ్యవసాయం చేయనివారి సంఖ్య నాలుగవంతుకు మించివుండకూడదు. ఈ తరగతి సభ్యులకు చెందిన భూమిమొత్తము భూమిలో 50 % కు పరిమితమై వుండాలి. సహకారసేద్య సంఘములో సభ్యులు ఎక్కువగా చిన్న వ్యవసాయదారులు గానో లేక భూమిలేని పేదవారుగానో వుండాలని ప్రభుత్వమువారు భావిస్తున్నారు పిరికివర్గీకరణ ఈక్రింది విధముగా వుండాలని నిర్ణయించారు.

చిన్న వ్యవసాయదారులు: అయిదు యకరాల మాగాణి, లేదా మెరకు లేదా రెండూవున్నవారు చిన్న రైతులక్రిందకు వస్తారు.

భూమిలేనివ్యక్తి: ఏ భూమి లేనివారు ఈ తరగతిక్రిందికి వస్తారు.

సహకారసేద్య సంఘానికి కనీససభ్యత్వము 12 గా నిర్ణయించారు.

కమతము విస్తీర్ణం: సహకారసేద్య కమతము విస్తీర్ణము 50 యకరాల మాగాణికి 100 యకరాల మెటకు మించి వుండకూడదని సహకారసేద్య సలహా మండలి చేసిన సిఫార్సును ఆమోదించారు. మెట్ట-మాగాణీ కలిసివుంటే ఒకయకరము మాగాణీని రెండెకరాల మెట్టకు సమానముగా పరిగణిస్తారు.

సభ్యులుగా చేరినతరువాతి మూడు సంవత్సరాలవరకు సహకారసేద్య సంఘమునుండి తిప్పకొనుటకు వీలులేదు సభ్యులకు చెల్లించవలసిన ప్రతిఫలమును నిర్ణయించే బాధ్యతను ఆయా సంఘాలకు వదిలివేస్తారు. ప్రతిఫలము నికర ఆదాయములోంచి ఇవ్వాలో మొత్తము ఆదాయంలోంచి ఇవ్వాలో సహకారసేద్య సంఘాలే నిర్ణయిస్తాయి. అయితే మొత్తము ఆదాయంలోంచి చెల్లించే ప్రతిఫలము మొత్తము కౌలుదారీ కాస్తవాలో నిర్ణయించిన మొత్తా పరిమితికి మించి వుండకూడదు.

లాభాలనుండి సభ్యులకు బోనసు చెల్లించుటకు సంబంధించిన నియమాలను ఏ సంఘానికి ఆ సంఘం సర్వసభ్య సమావేశములో నిర్ణయిస్తారు.

రైతులకు సహాయం చేయాల్సే వివిధ పథకాల విషయంలో సహకారసేద్య సంఘాలకు ప్రాధాన్యతను చూపించాలని ప్రభుత్వమువారు నిశ్చయించారు.

ప్రతి సహకారసేద్య సంఘమునకు వాటాధనము క్రింద ప్రభుత్వము 2000 లు ఇస్తుంది. ఈ మొత్తమును పదేళ్లలో వాపసుచేయాలి. ఈ సంఘాలకు ప్రభుత్వము డైరెక్టర్ల నియామకము వుండదు.

త్రైతీయ ప్రణాళికా కాలంలో జిల్లాకొకటి చొప్పున 20 సంఘాలను ఏర్పాటుచేయ దలచారు. 1961-62లో 6 ప్రయోగాత్మక పథకాలను ఏర్పాటు చేయాలనుకున్నారుగాని అవని కొనసాగలేదు. 1962-63 లో మరి 6 తో కూడా కలుపుకొని 10 పయిలట్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయదలచారు. అయితే సహకార సేద్యసంఘాలు వుంటాయి.

ఈ విషయమై ప్రస్తుతమునకు ప్రత్యేక శాసనము అవసరము లేదని కూడా ప్రభుత్వము భావిస్తున్నది.

కాశ్మీర్ విషయంలో పాక్ తదుపరిచర్య

సమితి సర్వప్రతినిధి సభకు బహుళా ఫిర్యాదు

మురీ (పశ్చిమ పాకిస్తాన్), జూన్ 23: భద్రతామండలి కాశ్మీర్ సమస్యపై బ్రిటన్‌లు తీర్మానాన్ని సోవియట్ రష్యా "వీటో" చేసిన మీదట పాకిస్తాన్ తీసుకొనగల చర్యగురించి జాతీయసభలో సోమవారంనాడు విదేశాంగమంత్రి శ్రీ మహమ్మదాలీ ఒక ప్రకటన చెయ్యనున్నట్టు అధికారవర్గాలు నిన్న తెలియజేసినవి.

సోవియట్ "వీటో" సంగతి విదగానే 'పాకిస్తాన్' అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మంత్రివర్గ ప్రత్యేక సమావేశం యిక్కడ ఏర్పాటుచేసి పాక్ భావివిధానంపై చర్చ జరిపారు.

మంత్రివర్గం ఎట్టి నిర్ణయాలు చేసిందీ వెల్లడికాలేదు.

పాకిస్తాన్‌కు అనుకూలంగా భద్రతామండలి వ్యవహరించకపోతే సమితి సర్వప్రతినిధిసభకు ఫిర్యాదు చెయ్యాలని వుంటుందని రెండు నెలల క్రితం శ్రీ అయూబ్‌ఖాన్ అన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 23: జూలై 1నుంచి 7 వ తేదీవరకు దేశవ్యాప్తంగా వనమహోత్సవం జరుగుతుంది. ప్రధాని శ్రీ నెహ్రూ జూలై 1 న ఢిల్లీలోని జ్యూలాజికల్ పార్కులో ఈ మహోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు

చైనా, పాకిస్తాన్‌లనుంచి ముంచుకువస్తున్న ప్రమాదం

జాగరూకులైవుండాలని సంజీవయ్య హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 23:

కష్టించి ఆర్జించిన భారత స్వాతంత్ర్యాన్ని కొల్లగొట్టడానికి ఒకప్రక్క చైనా, మరొకప్రక్క పాకిస్తాన్ పొంచియున్నాయని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య నేటిరాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆనేకమంది హాజరయిన విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ రెండు దేశాలు 'భారత్' సార్వభౌమత్వాన్ని ఎదిరించే విధంగా వ్యవహరిస్తున్నాయని, భారత ప్రజలకు ఇదంతా తెలపోటు తెప్పిస్తున్నాయని శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

ఆయనింకా ఇలా అన్నారు:- "దేశ సమైక్యతను పరిరక్షించడంకోసం ప్రతి భారతీయుడు ఈ సమస్యను గురించి తీవ్రంగా ఆలోచించి, ఎటువంటి త్యాగానికయినా వెనుకాడకూడదు. మనస్సులో అన్నిటికీ సిద్ధపడతాము. కాని అసలు సమస్యను ఎదుర్కొనలేక వచ్చినపుడు మాత్రం వెనుదీస్తాము.

"సామ్యవాదం, జాతీయ సమైక్యత అనే మాటలు ఈనాడు బాగా వినపడుతున్నాయి. సోషలిజాన్ని సరిగా అర్థం చేసుకొని, దానిపట్ల మనకు విశ్వాస మేర్పడాలి. దానిని గురించి మాట్లాడే చాలామందికి విశ్వాస మేర్పడదు. మనం నమ్మేదానికి ఆచరణలో చేసేదానికి పరస్పర సంబంధం వుండాలి. సామ్యవాదాన్ని సాధించడానికి ముందు మన ఎన్నో కష్టాలను ఎదుర్కొనవాలి.

"కాంగ్రెసు పక్షంలో వుంటూ సామ్యవాద సిద్ధాంతాన్ని నమ్మనివారు చాలామంది వున్నారు. పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను విశ్వసించకపోతే వాటిని అమలుపరచడం కష్టసాధన మవుతుంది.

"ఇక జాతీయ సమైక్యత మరొక జటిల సమస్య. దేశంలో సమైక్యత సాధనకు ఉన్నతస్థాయిలో మహాసభలు జరిగాయి. వివిధ రాజకీయపక్షాల ప్రతినిధుల సభలలో పాల్గొని, సమైక్యతను పెంపొందించుటకు కొన్ని ప్రయోజనాత్మకమైన సూచనలు చేశాను. కాని జాతీయ సమైక్యత సాధనకు ఇంకా కొన్ని ప్రతిపాదనలు చేయవలసివున్నది. మనస్పర్థలే ఏమీ లోపం లేకుండా లక్ష్యసాధనలో నిమగ్నమైపోవాలి.

"క్రిందటి ఎన్నికలలో ప్రాంతీయ తత్వం, మతవిభజన, కులవేధాలు ప్రధానపాత్ర వహించాయనే విషయాన్ని ఎవరూ కాదనలేరు. ఇటువంటి విచ్ఛిన్న ప్రవృత్తులు దేశానికి కళంకం తెచ్చిపెడతాయి. వాటిని వెంటనే నివారించాలి. ఇందుకుఒక్క దేశమార్గం గోచరిస్తున్నది. పిల్లల మనస్సులపై కుల మత ప్రాంతీయ తత్వాల ప్రభావ మేమీ లేకుండా వారిని పెంచాలి. విద్యాబుద్ధులు అట్టి వాతావరణంలో నే చెప్పించాలి. అప్పుడే వారు పెరిగి పెద్దవారయి ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దగలరు!"

సమష్టి దర్యాప్తు సంఘం

నేపాల్ ప్రతిపాదనకు భారత్ అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 23: నేపాల్ సరిహద్దులో ఇటీవల జరుగుతున్న కొన్ని అల్లర్లను గూర్చి దర్యాప్తుచేయటానికి రెండు ప్రభుత్వాల అధికారులతో ఒక సంయుక్త విచారణా సంఘాన్ని ఏర్పాటు చేయాలని నేపాల్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను భారత ప్రభుత్వం అంగీకరించిందని నిన్న విదేశీవ్యవహారాల మంత్రిత్వశాఖ అధికారి ఒకరు తెల్పారు.

ఈ ప్రతిపాదన చేస్తూ నేపాల్ పంపిన లేఖ జూన్ 9 వ చేరిందని మే 28, జూన్ 7 వ నేపాల్‌లో జరిగిన అల్లర్లకు భారతదేశం స్థానరమై వున్నదని నేపాల్ ప్రభుత్వం ఆరోపించిందని వారు తెల్పారు.

జూన్ 11 వ భారత్ నేపాల్ ప్రతిపాదనను అంగీకరించింది. సంఘానికి తన ప్రతినిధినికూడా ఎన్నిక చేసింది.

కమ్యూనిస్టుపార్టీ ఎదుర్కొనే సమస్యలు

నేటినుంచీ ఢిల్లీలో నూతన కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, జూన్ 23: కమ్యూనిస్టు పార్టీ నూతన సెక్రటేరియట్ సమావేశం రేపట్నుంచి జాలంధర్‌లో జాలపాటు ఇక్కడ సమావేశమవుతుంది. పార్టీని నడిపించే ముఖ్యమయిన సమస్యలను చర్చిస్తారు. ఈ సమావేశం తరువాత కౌన్సిలవద్ద ఈనెల 28 నుంచి 10 రోజుల పాటు కేంద్ర కార్యవర్గ సమావేశం జరుగుతుంది. ఆ విదప జాతీయ నుండలి హైదరాబాదులో ఆగస్టు 5 నుంచి సమావేశమవుతుంది.

ఈ సమావేశాలలో కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొనే సిద్ధాంతపరమైన సమస్యలు, 22 వ కాంగ్రెసు నివేదికలు, ఎన్నికల అనంతరం దేశంలో ఏర్పడిన పరిస్థితి, ముందర్ల వచ్చిన విషమసమస్యలుగురించి చర్చిస్తారు.

ఇటీవల అంతర్జాతీయంగాను, జాతీయంగాను, వచ్చిన పరిణామాలు వృద్ధాన్ను, పార్టీ అధినాయకవర్గంలో వచ్చిన మార్పులవల్లను, ఈసారి పార్టీ కార్యక్రమాలు ఏమిటో తేటతెల్లం కానవస్తాయని, పైగా అంతర్జాతీయ వాదంలో విశ్వాసంగల పార్టీవర్గాన్ని తుడిచిపెట్టడం జరగగలదని తెలియవచ్చింది.

స్టాలిన్‌ను నిరసించడం, అల్బేనియా పై విసురుట్లు, ఈ రెండుగురించి మాస్కో వెళ్లి వచ్చిన ప్రతినిధివర్గం మూడు రకాల దృక్పథాలను వివరిస్తూ నివేదికలు సమర్పించింది. పైగా రష్యా- చైనాల మధ్య పెద్దఎత్తునే పోట్లాట ప్రారంభమైందని వారి విశ్వాసంగా తెలిసింది.

కుష్ఠువులడాక్టరుగారిరాక!!!

మా డాక్టర్‌గారగు వైద్యశ్రీ

శ్రీ గ్రంథేరఘురామగుప్తగారు

యీ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్టణం, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాద్, అనంతపురం పట్టణములరాక!!

25-6-62 సోమవారము
26-6-62 మంగళవారము
రూం. నెం. 8, మూడరన్ హిందూ హోటల్ (విశ్రాంతి భవనం ఫ్లోర్, విజయవాడ.

27-6-62 బుధవారము
రూం. నెం. 2, వసంతమహల్ (బ్రాంచి) (పెద్దబంగేర ఎదురుగ,) ఏలూరు

29-6-62 శుక్రవారము,
30-6-62 శనివారము
హనుమాన్ టాకీస్, రాజమండ్రి.

2-7-62 సోమవారము
"రాజాక్వార్టర్స్", అల్లిపురంజంక్షన్, వాకేరు ఆర్. ఎస్.

4-7-62 బుధవారము
జి. వి. వి. కెట్టెగారి సత్రం, రైల్వేస్టేషన్ సమీపంలో, బరంపురం

6-7-62 శుక్రవారము
నమయమంతుల సోమరాజుగారి సత్రం, తుని

8-7-62 ఆదివారం
రూం. నెం. 5, యాస్రిబ్ లాడ్జింగ్, హనుమకొండ (వరంగల్)

10-7-62 మంగళవారం, 11-7 62 బుధవారం
రూం. నెం. 17, శంకర్ షేర్ హోటల్. అఫ్జల్‌గంజ్. [గౌలిగూడ చమన్ దగ్గర], హైదరాబాద్.

14-7-62 శనివారము
శాంతినివాస్ రిక్రియేషన్ రూమ్స్ (విధుర బిల్డింగ్స్) అనంతపురం.

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, వపుంపకిత్వము, పక్షవాయువు, బోదలు, పీచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి.బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు, క్యాన్సర్, వసున్న మొండివ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగులు కోరిక పై ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రూ. 5-00

పాతరోగులకు సలహా ఉచితము.

గమనిక:—డాక్టరుగారివద్ద ఔషధములు లభించును. ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తి మొత్తము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు అర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రూ. 20/-లు అడ్వాన్సుగా చెల్లించిన మిగతా పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి.పి. గా పంపబడును.

ఫోన్ నెం. 22.
టెలిగ్రామ్స్: 'లెప్రసీ' మార్కాపురం.
కర్నూల్ జిల్లా.

ఇట్లు,
మేనేజర్,
అమరజ్యోతి ప్రొడక్ట్స్,
పి. బి. నెం. 26.

రువాండా ఉరుండినుంచి వెళ్లియం సేనల నిష్క్రమణ

స్వాతంత్ర్యం లభించిన నెల రోజుల్లోగా జరగాలని కోరుతూ ఆఫ్రేషియారాజ్యాల తీర్మానం

ఐక్యరాజ్యసమితి, జూన్ 23: సమితి ధర్మకర్తృత్వ పాలనలో వున్న రువాండా-ఉరుండీ, రెండు స్వతంత్రరాజ్యాలుగా జులై 1 న అవతరించిన వెంటనే నెల్లాళ్ళలోగా బెల్జియం తన సేనలను ఉపసంహరించుకోవాలని కోరుతూ 19 ఆసియా-ఆఫ్రికా రాజ్యాలు నేడు ధర్మకర్తృత్వ సంఘంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

స్వాతంత్ర్యం సిద్ధించగానే, ఆరోజునుంచే సైన్యాలు భారతీయులలోకి చేరిపోవాలని అందులో సూచించారు. ఈ 900 మంది బెల్జియం సైనికుల ఉపసంహరణను తగ్గించి, పరిపాలన నిర్వహించుకోవడానికి ఆ రెండు ప్రభుత్వాలవ సహాయపడేందుకు నిష్ణాతులైన నిపుణుల బృందాన్నొకదానిని, ఒక ప్రతినిధిని, పంపాలని సమితి కార్యదర్శిని ఈ తీర్మానంలో కోరారు. ఆ రెండు దేశాలలో అత్యవసరశాఖలు పని చేస్తూ వుండేందుకు అవసరమయిన ఖర్చుకుగాను 20 లక్షల డాలర్లు వినియోగించడానికి అనుమతించాల్సిందిగా సర్వ ప్రతినిధిసభను కోరింది.

ఈ తీర్మానం ఇలావుండగా బెల్జియం మరో తీర్మానాన్ని ప్రతిపాదించింది. అందులో రెండుదేశాల ప్రభుత్వాల అభీష్టానికనుగుణంగా తన సేనల ఉపసంహరణ జరిగేట్లు సమితి కార్యదర్శి చూడాలని కోరింది. గత ఏప్రిల్‌లో అడ్డిస్ అబాబాలో జరిగిన ఆర్థిక తప్పందాల అమలుకు ఆ రెండు దేశాలకు సమితి సహాయపడాలని సూచించింది.

రోడ్డురవాణా పనివారి కోర్కెలు

జూన్ 26 అసమ్మతి దినం

హైదరాబాదు, జూన్ 23: పదివేలమంది పనివారి ఇబ్బందులను తొలగించలేకపోయినందుకుగాను జూన్ 26 న అసమ్మతి ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమితి నిశ్చయించింది.

ఈ విషయాన్ని బల్లడిస్తూ ఇందు బలవ ఫలితము లేకపోతే పబ్లిక్ టాయిలెట్‌లు నిర్వహించ నున్నట్లు సమితి అధ్యక్షుడు శ్రీ మహమ్ మొహియుద్దీన్ చెప్పారు.

కాజీయల్ కూలీలకు కనీస వేతనాలు చట్టము అమలు పరచాలని ప్రమోషన్ నిబంధనలను పాటించాలని, ప్రమాదములు నంభవించినప్పుడు డ్రయివర్లను, కండక్టర్లను హింసించకూడదని ఉద్యోగులు కోరుతున్నట్లు శ్రీమహ్మద్ తెలియజేశారు.

బోర్నియో తమదేనని బ్రిటన్‌కు ఫిలిప్పైన్ లేఖ

తన ప్రమేయంలేదని అమెరికా సూచన

లండన్, జూన్ 24: బ్రిటిషువారి అధీనంలోగల ఉత్తర బోర్నియోతమదేనని ఫిలిప్పైన్ ప్రభుత్వం, బ్రిటన్‌కు లేఖద్వారా తెలిపినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

ఈ బోర్నియోప్రాంతాన్ని బ్రిటిషువారి దగ్గర్నుంచి అడిగి తీసుకోమని కోరుతూ, ఫిలిప్పైన్ పార్లమెంట్ ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని యీ లేఖలో పొందుపరిచారు.

దర్భకుగాను బ్రిటిషువారు ఫిలిప్పైన్‌కు పంపిన నివేదికకు యీ లేఖ సమాధానమనీ తెలుస్తోంది. దీనిపై బ్రిటిషువారి అభిప్రాయంగాని వ్యాఖ్యానంగాని యింతవరకూ తెలియదు.

అమెరికా ఉద్దేశం

వాషింగ్టన్, జూన్ 23: ఈ విషయం ఫిలిప్పైన్ బ్రిటన్‌లకుమాత్రమే చెందినదనీ అమెరికా అభిప్రాయమేమటల్లు ఒక అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

చైనా పాకిస్తాన్ విషయంలో పాక్ తదుపరిచర్య

సమితి సర్వప్రతినిధి సభకు బహుళా ఫిర్యాదు

న్యూఢిల్లీ, జూన్ 23: జూలై 1నుంచి 7 వ తేదీవరకు దేశవ్యాప్తంగా వనమహోత్సవం జరుగుతుంది. ప్రధాని శ్రీ నెహ్రూ జూలై 1 న ఢిల్లీలోని జ్యూలాజికల్ పార్కులో ఈ మహోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు

మద్రాసురాష్ట్రం పాఠశాలల్లో ఇంగ్లీషుద్వారా విద్యాబోధన

ఈ సంవత్సరం మరో 45 పాఠశాలల్లో ప్రారంభించడానికి అనుమతి మంజూరు

మద్రాస్, జూన్ 23: రాష్ట్రంలో ఈ సంవత్సరము 65 పాఠశాలలో ఇంగ్లీషులో బోధించే కిండర్ గార్టన్‌లను ప్రారంభించడానికి విద్యాశాఖ అధికారులు అనుమతించారు. నిన్నటి 20 పాఠశాలలో ఇంగ్లీషులో బోధన జరిగింది. ఇందువలన 2500 మంది విద్యార్థులకు బోధన ఇంగ్లీషులో జరుగుతుంది.

ఈ సంవత్సరము నిరుటికంటే 25 వేల అధికముగా 1900 ఉన్నత పాఠశాలల్లో 8 లక్షలమంది విద్యార్థులంటారు.

1929 లో రాష్ట్రంలోని అనేక పాఠశాలలు ఇంగ్లీషునుండి తమిళములోకి మారాయి. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత 1948 నుండి ఈ పద్ధతి మరీ ఎక్కువ అయింది. అయినా క్రిస్టియన్ కాలేజి హైస్కూలు, విద్యోదయలలో బోధన ఇంగ్లీషులోనే జరుగుతూ వుంది. ఆంగ్లో ఇండియన్ పాఠశాలలు మెట్రిక్యులేషన్ పాఠశాలల్లో బోధన ఇంగ్లీషులోనే సాగుతూవుంది. నిన్నటి ఆరవ తరగతిలో ఇంగ్లీషు బోధన ప్రారంభిస్తున్న పాఠశాలల్లో ఈ సంవత్సరము 6, 7 తరగతులలోనూ ఈ సంవత్సరము 5వ పాఠశాలలో 6 వ తరగతి కక్షులలోను ఇంగ్లీషులో బోధన సౌకర్యాలు కల్పించారు.

వైద్య కళాశాలలో ప్రవేశం

వైద్య కళాశాలల్లో యం. బి. బి. ఎస్. తరగతిలో ప్రవేశము కోరుతూ వచ్చిన దరఖాస్తుదారులను పరిశీలించటానికి ప్రభుత్వము ముగురితో ఒక సంఘమును ఏర్పాటుచేశారు. ఈ సంఘంలో రిటైర్డు హైకోర్టుజడ్జి శ్రీ కె. రామస్వామి గౌండర్, డాక్టర్ (సుమారి) ఎ. బి. మరికార్ వైద్యశాఖల డైరెక్టరు, జనరల్ ఆస్పత్రి తీన్ డా॥ కె. ఎ. కృష్ణస్వామి ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు.

అభ్యర్థుల ఇంటర్వ్యూ 25 వ తేదీ నుండి లేనాంపేటలోని వైద్యశాఖల డైరెక్టరు కార్యాలయంలో జరుగుతుంది. ఈ సంవత్సరము 600 స్థానాలకు 2647 దరఖాస్తులు వచ్చాయి. నిరుడు 1916 దరఖాస్తులుమాత్రమే వున్నాయి.

యుద్ధం పట్ల రష్యావిముఖత

అయితే వర్గపోరాటాన్ని సమర్థిస్తుందని క్రుశ్చేవ్

బుఖారెస్ట్, జూన్ 22: అసలయిన యుద్ధానికి, అంటే యుద్ధభూమిలో జరిగే యుద్ధానికి, పోలియట్ వ్యతిరేకమే అయినా వర్గయుద్ధానికి సుముఖమేనని సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ నేడు రుమేనియన్ ప్రభుత్వ విందులో చెప్పారు.

1200 మంది అతిథులు పాల్గొన్న ఈ విందులో మాట్లాడుతూ శ్రీ క్రుశ్చేవ్ యుద్ధాన్ని నిర్మూలించాలనే తమ సంకల్పమన్నారు. తమ ప్రజలకే గాక తమ ప్రజల ప్రాణాలకు కూడా తాము బాధ్యత వహించవలసి వున్నదని స్పష్టంచేశారు. ఏ పరిస్థితి నయినా ఎదుర్కొనడానికి సిద్ధపడాల్సిన ప్రపంచంలో మనం జీవిస్తున్నామని, ఆ విషయం వేరయినా మనం కోరేది శాంతియేనని వివరించారు.

"క్రుశ్చేవ్ మార్క్సునూ త్రాన్ని మార్చాడని ధనికవాదప్రతికలు ప్రాస్తుంటాయి. అలా అనేవారికి మార్క్సిజం అంటే ఏమో తెలియదు. మార్క్సిస్టు సిద్ధాంతము, మన సిద్ధాంతము కూడా యుద్ధానికి వ్

విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయభాషల్లో బోధన

ప్రణాళిక ముగిసేనాటికి సాధ్యమన

డా. శ్రీ మాలి ఉరిహ

న్యూఢిల్లీ, జూన్ 20: ఈ ప్రణాళిక ముగిసేనాటికి విశ్వవిద్యాలయవిద్యా విద్యాసంస్థలో కనీసం అండర్ - గ్రాడ్యుయేట్ దశలో బోధనాభాషగా ఇంగ్లీషు స్థానాన్ని ప్రాంతీయభాష తీసుకుంటుందని తాము విశ్వసిస్తున్నామని పార్లమెంటు సభలో విద్యా మంత్రి, డా॥ కె. ఎల్. శ్రీమాలి పల్లడించారు.

ఏప్రిల్ 1960 నుండి మార్చి 1961 వరకు విశ్వవిద్యాలయ విశాఖపట్నం సమర్పించిన నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వారు ఈ మార్పుకు అవసరమైన ప్రయత్నాలు జరుపబడుతున్నాయని తెల్పారు.

ఇంగ్లీషును నిరవధికంగా బోధనాభాషగా కొనసాగించాలని ఒక సభ్యుడు చేసిన సూచనను వారు తిరస్కరించారు. సాధ్యమైనంత త్వరలో ప్రాంతీయ భాషను విశ్వవిద్యాలయ బోధనాభాషగా చేయటం ప్రభుత్వ అభిమతమని వారు పునరుద్ఘాటించారు.

సాధ్యమైనంత త్వరలో ప్రతి రాష్ట్రంలో ఒక ఫెడరల్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయబడాలని డా॥ శ్రీమాలి సూచించారు.

ఈ చర్చలో 12 మంది సభ్యులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ విద్యాదశలో ప్రమాణాలు తగ్గటం, శాస్త్రీయ, సాంకేతిక విషయాలను చదివే విద్యార్థులసంఖ్య తగ్గటంగూర్చి పెక్కుమంది సభ్యులు తమ ఆందోళన వ్యక్తపరచారు.

నాటుపడవ మునిగి పెళ్లివారి మృతి

శవాలకై గాలింపు విరమించినట్టు వెల్లడి

పాట్నా, జూన్ 22: బుధవారం నాడు కార్తికపూర్ణిమ సలవద్ద జరిగిన నాటుపడవ ప్రమాదంలో మరణించినవారి శవాలకోసం వెతకటం మానివేసినట్టు నేడు తెలుస్తున్నది. ప్రమాద సమయంలో ఈ పడవలో 25—26 మంది సభ్యుల పెళ్లివారి బృందం ప్రయాణం చేస్తూవున్నది. [illegible]

పోలీసులు ప్రమాణ సేకరణల సహాయంతో లెక్కలు వేసి ప్రకటించారు తీసంగా [illegible]

మీ సేవింగ్స్ కాతాలనుండి అత్యుత్తమ రాబడిని పొందండి

రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

సేవింగ్స్ బ్యాంక్ కాతాలు ఇప్పుడు సాలుకు 3% చక్రవడ్డీని సంపాదించుచున్నవి.

డిపాసిట్లు 3 రోజులు నుంచి 10 సంవత్సరములు వరకు సాలుకు 3% నుంచి 5% వడ్డీ చొప్పున అంగీకరించబడుచున్నవి.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్రరాజధాని నగరపౌర సంఘాధ్యక్షులు శ్రీ రామ్మూర్తి నాయుడు సన్మానపత్రం దంతిపుటేటికలో సమర్పిస్తున్న దృశ్యం.

భారత్‌లో ఐకమత్యసాధన అసాధ్యమైనదేమీకాదు

కులమతభేదాలుపిల్లలమనస్సుల కెక్కకుండా జాగ్రత్త తీసుకోవాలని సంజీవయ్య సలహా

ఎత్తిపొడుపులుమాని కాంగ్రెస్‌సంస్థను పటిష్ఠం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 19:

"భిన్నత్వంలో ఏకత్వాన్ని దర్శించగలది భారతదేశం. ఈ దేశమే ఏకత్వాన్ని సాధించలేనిదైతే మరేదేశానికీ ఇది ఎన్నటికీ సాధ్యంగాదు" అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న సాయంత్రం గాంధీ భవనంలోని ప్రకాశంహాలులో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షస్థానాన జరిగిన కాంగ్రెసుసేవకుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

"కులం, మతం, ప్రాంతం అనే దృక్పథం మార్చుకోవడం అంత సులభం కాకపోవచ్చుకాని అది అసాధ్యంకాదు. ఈతరంవారి కనీ కష్టసాధ్యం కావచ్చుకాని భావితరాల పౌరులకైనా చిన్నప్పటి నుంచి పాఠశాలలలో 'మనమంతా [illegible] ధాని అలవర్చాలి" అని శ్రీ సంజీవయ్య హెచ్చరించారు.

"కాంగ్రెసులో న్యాయవాదులు, రైతులు, విజ్ఞానవంతులను అధికంగా చేర్చడానికి కృషి చేయాలి. ఉత్సాహవంతులైన యువకులను ఎక్కువగా చేర్చాలి. వీళ్లెంతవరకు బాధ్యతను యువకులకే వప్పజెప్పి, పెద్దవారు వెనుకఉండి వారికి తగువిధంగా అండదండల నిచ్చి సహకార సంపదలను అందచేయాలి" అని శ్రీ సంజీవయ్య సలహా చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహిస్తూ, అ. భా. కాంగ్రెసు అధ్యక్షులకు స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులకు స్వాగతమిస్తూ, ఆ పదవిలో ఎవరున్నా అంతా గౌరవించాలంటూ, తమ సహకారం ఉండగలదని హామీ నిచ్చారు. ప్రదేశ్ కాంగ్రెసు, యువజన కాంగ్రెసు, రాజధాని నగర కాంగ్రెసు సంఘాల పక్షాన ఎ. భా. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్యకు పుష్పమాలలు సమర్పించబడినవి.

సభకు మంత్రులు వల్లంరాజు, బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, వి. బి. రాజు మున్నగు పూర్వ మంత్రులు అనేకమంది హాజరయ్యారు.

శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:—"ఈ రోజున కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పాల్గొనేభాగ్యం నాకు కల్గినందుకు సంతోషంగావుంది. ఈ సమావేశాన్ని ఏర్పాటు గావించిన పెద్దలకు నా కృతజ్ఞతను తెలుపుతున్నాను. నిన్నటి నుంచి ప్రజలు నా ఎదటనూనే, చూపిస్తున్న ఆదరాభిమానాలు, నేను సభల్లో పాల్గొన్నపుడు వారు చూపిన అవ్యాజానురాగానికి నాకు కల్గిన సంతోషం ఒక ఎత్తు, ఈనాడు కాంగ్రెసు కార్యకర్తలతో కలుసుకోవడం వేరొకటిత్తు. ఎక్కడకువెళ్లినా సన్మానాలు, ఆశీర్వచనాలు, అభినందనలు, ప్రేమ ముప్పిరిగొన నన్ను ముగ్ధుణ్ణి చేసినాయి. నా కీ ఆనందాన్ని కలుగచేసిన పెద్దలకు, ప్రజలకు ఎంతో కృతజ్ఞతను తెల్పుకుంటున్నాను."

"ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు బ్రహ్మయ్యగారు 'సంజీవయ్య కాంగ్రెసు పెద్దగా' వచ్చినారన్నారు. నేను వయస్సులో చిన్నవాణ్ణి శారీరకంగా గూడా పొట్టివాణి. (నవ్వు) ఇంత చిన్నవాణ్ణి అంత మహోన్నతమైన, మహా తృప్తమైన అభినందనను ఆగ్రహనాన్ని ఎందరో మహామహులు అలంకరించిన మహాసన్నాని పొందగలగడం నా పురికృత సుకృత మనే భావిస్తున్నాను. ఎవరు ఏ పదవి నిర్వహించారో [illegible] యించినట్లు బరుగుతుందని అన్నారు. ఫలానా పదవి ఫలానావారు నిర్వహించాలని ఆ పరత్పురుడు నిర్ణయించినప్పుడు ఎవరు అడ్డు పడినా వచ్చేపదవి ఆగదు. భగవత్కరుణా కటాక్షం, పెద్దల ఆశీర్వచనం నాకు ఉన్నందున ఈ మహోన్నతపదవి లభించినది. 'పదవి అల్పినంత పొందిత్యమబ్బునా?' అని ఒకరు అన్నారు. ఈ పదవికిగల బాధ్యతలేమి? రూపొందించవలసిన కార్యక్రమంఏమి? ఇదంతా ఎంతటి గురుతరమైనది అని నేను ఆలోచిస్తున్నాను. ఈనాడు దేశంలో ఎట్టి క్లిష్ట పరిస్థితులున్నదీ మణిపూర్, అస్సాం, కాశ్మీర్, మధ్యప్రదేశ్, పంజాబ్ మున్నగు ప్రదేశాలన్నీ పర్యటించి, అనుభవాన్ని గడించి, చూచే భాగ్యాన్నిపొంది, స్వానుభవంతో ఎక్కడ చూచినా కలతలు, అసూయ, ప్రాంతీయభావాలు, కులతత్వం, మతపిచ్చి తాండవిస్తున్నాయని చెప్పారు. స్వరాజ్యం రాకపూర్వం కాంగ్రెసు ఎలాఉండి, తర్వాత ఎలావుండీ అన్నది చూద్దాం. భారతదేశం స్వరాజ్యాన్ని పొందడానికిపూర్వం మన దాస్యశృంఖలాలు ఉండరాదు అనే ధ్యేయంతో మహాత్ముడు బోధించిన శాంతి అహింసా పథానముందుకు భక్తితో, దీక్షతో వెళ్ళి, స్వరాజ్యాన్ని సంపాదించినాము. స్వరాజ్యాన్ని సాధించడం అప్పటి ధ్యేయం. దాన్ని సమైక్యపరచి పేదరికాన్ని తొలగించి సామ్యవాదాన్ని స్థాపించాలనే ధ్యేయంతో మనం కృషిచేసే సమయంలో కలుషితమైన వాతావరణం ఉండడం దురదృష్టం. భగవంతుని గీత ఫలానిరాశే చేతురిమీద, ఫలానాకార్యం పరిష్కారం కావలసి ఉన్నది అని వ్రాసి ఉంటుందని సంజీవరెడ్డిగారు చెప్పినారు. ఈ పదవికి విశ్వప్రయత్నం చేసినవారు అఖండమైన పరిపాలనాదక్షత, అనుభవం కలిగిన వారైందరో ఉండగా, ఇది నాకు లభ్యంకావడం ఆ భగవంతుని కరుణా కటాక్షం గాకపోతే ఏమి అని అడుగుతాను. ఈ గురుతరబాధ్యత నిర్వహణలో నాకు తగిన శక్తి యుక్తుల నిమ్మని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, ఈ విధి నిర్వహణలో నా శక్తి మేరకు ప్రయత్నం చేయగలనని మలవి చేస్తున్నాను.

"దేశ సమైక్యత—ఇక్కడేకాదు—దేశంలో ఎల్లా సాధ్యమనే విషయంలో మహోన్నతమైన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ రాజకీయ పక్షాలవారిని అభ్యర్థిస్తున్నాను. కాని, కార్యరూపేణా అది ఎల్లా సాధ్యం అనేది ముఖ్యంగా ప్రయత్నించదగినదిగా వున్నది. చెప్పడం సులభం. చేయడం చాలా కష్టం. చెయ్యడం ఎల్లా? ప్రజలలో వయస్సును బట్టి దృక్పథాలు వేరుగా ఉంటాయి. ఫలానా మతం, ఫలానాకులం అనేది లేకుండా మన మంతా భారతీయులమనేభావం కలగవలసిందే. పాతభావం మార్చుకోవడం కష్టం. అసాధ్యంకాదు. బాల్యంనుంచీ పాఠశాలల్లో పిల్లలకు మతం, కులం అనే దృష్టితోగాక, మనమంతా భారతమాత బిడ్డలం అనే దృష్టితో శిక్షణను ఇవ్వాలి. ఈ వాతావరణాన్ని మార్చాలి. ఇందుకు అ. భా. కాంగ్రెసు సంఘంవారు కొన్ని పరిష్కారమార్గాలు సూచించారు. రాష్ట్ర కాంగ్రెసువాదులు వాటిని ఆచరణలో పెట్టి ప్రయత్నించాలి. సమైక్యత అవసరం. తరువాత సామ్యవాద వ్యవస్థ స్థాపనలోవుండే ఇబ్బందుల పరిష్కారం ఆలోచించాలి. సామ్యవాద వ్యతిరేకులు కాంగ్రెసులోవుంటే వారి సంగతి ఆలోచించాలి. వారి నేమిచేయాలి? మార్చడం ఎల్లా? మార్చకపోతే ఎల్లావారిని సరైన మార్గానికి తేవాలి? ఇవన్నీ పరిశీలించాలి."

"దేశమందలి అన్ని రాష్ట్రాలను, పరిపాలనా వ్యవస్థను చేతిలో కలిగివున్నది కాంగ్రెస్. దానితో సమానమైన సంస్థ వేరొకటి లేదు. గత 14—15 ఏండ్లుగా కాంగ్రెసు ఎన్నో అద్భుతమైన విజయాలను సంపాదించింది. కాంగ్రెసు సాధించిన విజయాలను, కార్యక్రమాలను ప్రజలకు నచ్చచెప్పాలి. మీ అభిప్రాయం ఏమి అని ప్రజలనడిగి తెలుసుకోవాలి. వారి అభిప్రాయాన్ని మనం తెలుసుకోవాలి. విద్య, ఆర్థిక, పారిశ్రామికరంగాలో ముఖ్యం స్థానిచిన విజయాలు [illegible] ఇందులో మంత్రులు, శాసన సభ్యులు, ఆ యా శాసనాలతో కార్యక్రమ నిర్వహణతో పాటు సంబంధం కలిగివున్నారు గనుక వారు వాటిని ప్రజలకు బాగా చెప్పాలి. తరువాత కాంగ్రెసు కార్యకర్తలకు గూడా వారు తెలిపి—వారి ద్వారా కూడా ప్రచారం జరిపించాలి. మనది అత్యున్నతమైన ధ్యేయం. ఇంకా ఉన్నతమైన విజయాలను సాధించడానికి యత్నం చేయాలి. మనకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్నది."

"మనలో భిన్నత్వం ఉన్నది ఎల్లాగ అని ముఖ్యమంత్రి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించగలిగిందే భారతదేశం. ఈ దేశమే ఏకత్వాన్ని సాధించలేకపోతే మరే దేశానికి ఎన్నటికీ అది సాధ్యపడదు. గాంధి మహాత్ముని ఆశీర్వచనంవల్ల శాంతియుత పద్ధతులవల్ల స్వరాజ్యాన్ని సంపాదించుకున్నాం. దాన్ని సుస్థిరం చేయించుకోవడంలో మనం విభేదాలు పీడి పనిచేసేందుకు, మనకు నాయకుడుగా మనముందు నడిచేందుకు తగిన ఆరోగ్యాన్ని మన ప్రధాన మంత్రి నెహ్రూకు ఇవ్వవలెనని పదికాలాల పాటు వారి నాయకత్వం మనకు ఉండాలని భగవంతుని ప్రార్థనచేద్దాం. నెహ్రూ వారు కల్యాణ మనమంతా దీక్షతో, దేశభక్తితో పనిచేస్తే, భారతదేశం అన్నిదేశాలకన్నా ఆదర్శప్రాయమైన దేశంగా ఉండగలదు."

"శం నెలాలరుకు కాంగ్రెసు సభ్యులను చేర్చించవలసిఉంది. కొత్తవారిని కాంగ్రెసులోనికి చేర్చుకోవాలి. న్యాయవాదులు, వైద్యులు, విజ్ఞానవంతులు హెచ్చుగా చేరేట్లు చూడాలి. ఉత్సాహవంతులైన యువకులు వచ్చేట్లు చూడాలి. వీళ్లైతే యువకులకే బాధ్యతను వప్పగించి పెద్దవారు వెనుకఉండి అండదండలను అందచేయడం మంచిది.

"అత్యాత నిర్మాణకార్యక్రమం అనులక్షై గూడా శ్రద్ధ వహించాలి. ఇందుకు ఆర్థిక భారతి స్థాయిని, రాష్ట్రస్థాయిలోనూ ఒక సంస్థ ఉన్నది. పేదల దారిద్ర్యాన్నిబాపే జీవనోపాధి కల్పించే కార్యక్రమాలు మనం చూపించాలి. చేసేతవారు గానియండి, బొమ్మలు చేసేవారు కానియండి, దంపుడుబియ్యంవారు కానివ్వండి అనేక చేతివృత్తులను ప్రోత్సహించాలి. అప్పుడు వారంతా ఊరికే వివాదాలివ్వడానికి గాక, హృదయపూర్వకంగా మనతో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తారు.

"సేవాదళ నిర్మాణంలోకూడా కాంగ్రెసు సంఘాలు కార్యకర్తలు శ్రద్ధవహించాలి. ఒక విధమైన దుస్తులు ధరించి కవాతు చేస్తూంటే అట్టివారిని చూస్తే ఒక అందం, ఆనందం కనిపించి, క్రమశిక్షణ కలుగుతుంది. కాంగ్రెసు బలపరచడానికి అన్ని విధాల సహాయపడాలని మరోసారి నేను విన్నవిస్తున్నాను" (చిర్ల హర్షధ్వానాలు)

"ఆ తిరుపతి వెంకటేశ్వరుడు ఎవరు ఎవరు ఈ పదవిని నిర్వహించవలసినదీ, నిర్ణయించిన ప్రకారం జరుగుతుంది. శ్రీ సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్షుడైనాడు. ఇది వ్యక్తిగతమైన విషయంగాదు. ఆ పదవి అందరికీ పవిత్రమైనస్థానం. దీన్ని బలపరచవలసినప్పుడే కాంగ్రెసు బ్రతికిఉంటుంది" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న సాయంత్రం గాంధిభవనంలో అ. భా. కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ దామోదరం సంజీవయ్య కాంగ్రెసు కార్యకర్తలను ఉద్బోధించిన సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

సంజీవరెడ్డి హామీ

శ్రీ సంజీవరెడ్డి ఇల్లా అన్నారు:—"గాంధి భవనంలో కాంగ్రెసులో భక్తి, విశ్వాసాలుగలవారు ఇంతమంది సమావేశంగావడం చాలా సంతోషమైన విషయం. ఇది మనం గర్వించవలసిన సమయం. గర్వాన్ని వెల్లడించవలసినది. కాంగ్రెసు మహాసంస్థకోసం ఎందరో రక్తాన్ని ధారపోసి పాటుపడినవారున్నారు. ఇది మహా పవిత్రమైన సంస్థ. ఎందరు మహా నాయకులచే పోషింపబడితే ఇంతటి సంస్థ అయినది? ఒక చరిత్ర—ఒక దేశ చరిత్రను తలచుకున్నప్పుడు—ఒక్క ఆంధ్ర దేశ 40 ఏండ్ల చరిత్రను తలచుకుంటేనే త్యాగ లురు, ప్రకాశంగారు, కాసీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు, కళ్లేశ్వరరావుగారు, వట్టాబి సీతారామయ్యగారు, కొండా వెంకటప్పయ్యగారు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు, ఉన్నవ లక్ష్మీనారాయణగారు, గొల్లపూడి సీతారామశాస్త్రిగార్లు తమ సర్వస్వాన్ని ధారపోసి ఈ సంస్థను పెంచి పోషించారు. ఎందరు విజ్ఞానధనులు వృత్తులను వదలి పని చేశారు? వాళ్ళు ఇవ్వాళ లేరు. వాళ్ళు పోయారు. దానికి కళంకం రాకుండా మనం ఎల్లా నడచుకుంటామని ఆలోచించాలి. వారు ఇచ్చిన ఈ విధికి, ఈ పెన్నిధికి చెడుపులేకుండా వారినీడలో బ్రతకగలిగితేచాలు.

ఎంత చిన్నవాళ్ళం?

"గాంధిమహాత్ముడు, సర్దార్ పటేల్, పరోజినీనాయుడు, గోవింద్ వల్లభపంతు, ఎందరు మహా నాయకులు గలిచినారు? యుద్ధకాలంలోనే వీరులు బయలుదేరుతారంటారు. మనదేశాని కంత క్లిష్టపరిస్థితివస్తేగాని, గాంధి మహాత్ముడు పుట్టేవాడుగాడు. బ్రిటిష్ వారితో పోరాటం రాబర్ట్ నెహ్రూ అంత గొప్పవాడైనవాడు. మనకు పెద్దలోకులు వచ్చి నప్పుడే దేవుడు ఉద్భవిస్తాడు అని చెబుతారు. దారి చూపిస్తాడు. పండిత్ పర్వత్ కాంగ్రెసు. గాంధి ముప్పుగు అరవిద మహాపురుషులు దిని సిరపురుషులు. అట్టి దానికి మనం వారసులం. సంకల్పిస్తే చెప్పినట్లు అది తలచుకుంటే భయం, అశ్చర్యం కలుగుతాయి. ఎక్కడి బాలగంగాధరతిలక్, ఎక్కడి పటేల్‌నెహ్రూ ఎక్కడి సామ్యవాద బ్రహ్మర్షి మనం తలచుకుంటే మన నిశ్చయరూపం తెలుస్తుంది. మన అల్పత్వం గోచరిస్తుంది."

ఆంధ్రకు రిబంధనమైన భవిష్యత్తు

"మన దేశాన్ని రక్షించేవన్నా కాంగ్రెసు. కాంగ్రెసుద్వారా దేశాన్ని ముందుకు నడిపించాలి. కాంగ్రెసుకు మొప్పవస్తే—దెబ్బ తగిలితే దేశానికి దెబ్బ తగులుతుంది. ఇప్పుడు మన మహానాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పిదప ఆయన వలవల్ల, ఆర్థిక చనవల్ల ఈ సంస్థ నడుస్తోంది. ఎంతకాలం ఇది నడవగలదు? మనకి ఎంత చిన్న మనస్సులు? అప్పుడు మొదలు అంధ్రులకు ఎన్ని ఇబ్బందులు? తలచుకుంటే ఇది వ్యర్థం. అంధకార బంధురంగావుంది. ఆ పెద్దలలోకం. ఎప్పుడూ బబ్బు అంటే ఎరుగని వండిత జవహర్‌లాల్‌నెహ్రూ బబ్బు పడటం మనకొక పెద్దలోకం. కాంగ్రెసువాదులు తమ బాధ్యతను గుర్తించాలి. సంజీవయ్య కాంగ్రెసును శక్తివంతంగానే, కాంగ్రెసువాదుల బాధ్యతలను గుర్తెరిగేట్లు చేయాలి.

ఎత్తిపొడుపుల మానాలి

"అయితే మనం యిప్పుడు బాధ్యతలను మరచిపోయి ఎత్తిపొడుపుకోవడంలో ఉన్నాం. అప్పిం ఎంత ప్రమాదకరమైన స్థితిలో ఉంది ఆలోచించండి. చాలా ప్రమాదకరమైన సమస్యలు ఉన్నాయి. కమ్యూనిస్టులు, జనసంఘం, హిందూమహాసభ వంటి రాజకీయపక్షాలు ఉన్నాయి. ఈ పరిస్థితులలో దేశాన్ని సమైక్యం చేయాలి. మన పెద్దలు యత్నిస్తున్నారు. నెహ్రూ తర్వాత నేను అ. భా. నాయకుణ్ణి అని మధ్రాసు తీరిలో నిలబడి మాట్లాడుతూనా దేవుడున్నాడు అని ఒకరు అన్నారు. మంత్రి గాకపోతే ఎవడో ఊరుపేరు లేనివాడు ఒక ఊరి మాల పుచ్చుకొని స్థోపితుడుగా ప్రత్యక్షం గావచ్చు. వాళ్ళు లక్షల మందిని ఆకర్షించగలిగినవా దేవరు?

నెహ్రూ తర్వాత ఎవరు?

"నెహ్రూ తర్వాత ఎవరు? కృష్ణా, గోదావరీ నదీజలాల విషయంలో ప్రజలను ఉద్రేకపరచవచ్చు. ఉద్రేకాన్ని పెంచవచ్చు. ఈ దేశమంతా వాది అనే దృష్టితో చూసి ఈ సమస్యను ఎలా పరిష్కారం చేసుకోవాలో ఆలోచించాలి. మద్రాసు రాష్ట్రంలో మనం కలిసిఉన్నప్పుడు ఈ ఆంధ్రతమిళ అనుమానాలు ఎలా ఉండేవో మనకు తెలుసు. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటులో కొన్ని సందేహాలు తీరాయి. మరి కొన్నిచోట్ల పెరిగినాయి. భాషాభేదాలు, కుల భేదాలు, మత పిచ్చి పెరిగితే దేశాని కెంత అపాయమో ఆలోచించండి. మహాత్మా గాంధీ బలిదానం అయిపోయినారు. ఈ భేదాలు పెంచుకుంటే దేశం విచ్ఛిన్నమౌతుంది? హిందూ, ముస్లిం, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర, రెడ్డి, కమ్మ విభేదాలలో ఎక్కడికి పోతున్నాం? నాడు జస్టిస్‌పార్టీవాది కాంగ్రెసువారు పీడించలేదా? ప్రజలు కలిసివుంటే అప్పగ్రహకూటంకూడా ఏమీ చేయలేదనది నెహ్రూ ఆర్డర్లో ఆంధ్రదేశ పర్యటనే ఋజువుచేసింది. దేశాన్ని ఆర్థికంగా బలపరచే మార్గం ఆలోచించాలి. కాంగ్రెసు పడిపోతే దేశం పడిపోతుంది? కాంగ్రెసు పడిపోతే దేశం పడిపోతుందని కాంగ్రెసువారికే గాదు, కమ్యూనిస్టులకుకూడా తెలుసు. కాంగ్రెసువారు స్వార్థపరులు, లంచగొండులు అని కమ్యూనిస్టులు అనవచ్చు. అంతే యింతో త్యాగమూర్తులు కాంగ్రెసులోనే ఉన్నారు.

సంజీవయ్యకు పరీక్షాసమయం

"విశేషదనేవి ప్రతి రాష్ట్రంలో ఉన్నాయి. మన సంజీవయ్య తీది పరీక్షాసమయం. ఇది నిర్ణయించుకోవడం ఎలా? ఏర్పాటా చెప్పవచ్చు. నువ్వేగ చేశావు అనవచ్చు. మన ఆకర్షణ పెల్లడిస్తున్నాం. ఎలక్షన్‌లో మన బలగాలు పెరిగాయి. ఎన్నికలు పెట్టాలి వాయి. మంత్రివర్గాలు నిర్మాణమైనవి. కక్ష మనల పెడుతూనే ఇతర సమస్య లన్నిటినీ పరిష్కారం చెయ్యడానికి దృష్టివి ల్పించేయత్నంలో ఆనకం ఉంది. మన దేశమంతా తిరిగినప్పుడు అస్సాం మొదలుకొని పరిస్థితులు చూస్తే మొదట మొదటి వాళ్ళ బాధపడ్డాను. ప్రతి చిన్న ప్రాంతానికి పదవుల దృష్టితో స్వాతంత్ర్యం కోరుతున్నారు. మన పెద్ద నాయకు లున్నప్పుడే ఈ సమస్యలు తీరకపోతే ఎప్పుడు తీరుతాయి? పండిగారతో తమాషాగంటే 'చూద్దాం' అన్నారు. అయన పెద్దవారు.

బ్రహ్మాండమైన సమస్యలు

"ఈ బ్రహ్మాండమైన సమస్యలను చూస్తే దిమ్మతిరుగుతుంది? ఎక్కడికి దారితీస్తున్నామనిపిస్తుంది. సంజీవయ్య చిన్నవాడు. మన దేశం ఎంత చక్కని దేశం. ఎంత చక్కని రాజ్యం. పల్లెల్లో ప్రజలు ఎంత మంచివారు? సంజీవయ్యను అధ్యక్షుణ్ణి మరోసారి మార్చి నెత్తి పెడదామని కేంద్రం ఆలోచనలు కల్గుతాయి. పదవులు కోరితే రావు. పదవి ఎవరి కిస్తుందో చెప్పలేము. ఒక పదవి వస్తే పదవిలో దాన్ని బ్రష్టు పట్టించి 'ఈ పీట యిక పట్టు బాబా, ఎప్పుడు పోలుందా' అని అనిపించుకోవద్దు. దైవబలానికి మించిన బలంలేదు. సంజీవయ్య మంత్రిగా పిదెనిమిదేళ్ళు, ముఖ్యమంత్రిగా రెండేళ్ళు దైవబలంతో ఉన్నాడు. అతని కీర్తిమీద మరొక పదవకాశం లభించింది. బలం పిల్లితే యిస్తాం. ఎవరు ఈ పదవిని నిర్వహించాలో ఆ వెంకటేశ్వరుడు నిర్ణయించినట్లు జరుగుతుంది. అయిన కాంగ్రెసు అధ్యక్షుడైనాడు. పంతొమ్మిదేళ్ళు. ఇది వ్యక్తిగతమైన విషయం కాదు. జ్ఞాపకం ఉంచుకోవాలి. ఆ స్థానాన్ని మనమంతా గౌరవించినప్పుడే బలపరచినప్పుడే కాంగ్రెసు బ్రతికిఉంటుంది. అది లేనినాడు నువ్వు లేవు, నేను లేను. కానమాభ్యులు లేరు, మంత్రులు లేరు. అది అందరికీ పవిత్రమైన స్థానం. మన మిత్రుడు, యువకుడు సంజీవయ్యకు దేవుడు అవకాశం యిచ్చాడు. దైవనిర్ణయం వచ్చి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బ్రహ్మాండమైన కార్యక్రమం ఎదుట ఉన్నది. మన సంతోషాన్ని వ్యాదయపూర్వకంగా వెలిబుచ్చుకున్నాం. దైవనిర్ణయం బలా ఉన్నప్పుడు ఎవరు అడ్డుపడినా ఆగదు. కాంగ్రెసులో లాగం చేసినవారు ఎందరో ఉన్నారు. సంజీవయ్య కాంగ్రెసుకు మంచి బలాన్ని చేకూరేటట్టు యత్నించాలి. వారిని ఆశీర్వదించమని బ్రహ్మయ్యగారు అన్నారు. ఎల్లా ఆశీర్వదిస్తాను? అభినందనలు అందజేస్తున్నాను. అయన్ను బలపరుస్తాం. ఆ బలంతో అయన్ను బలం సంపాదించుకోమ్మండి. ఆ పోటీనిస్తూ అభినందిస్తున్నాను.

మహాంతును నియమిస్తూ మంత్రిచ్చినఉత్తర్వునిలుపుదల

హాతీరాంజీ మఠాధిపత్యం వారసత్వపు రిట్ దరఖాస్తు విచారణకు హైకోర్టు అనుమతి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22: తిరుపతి హాతీరాంజీమఠము మహంతు దేవేంద్రదాస, 1962 జూన్ 6 న జీవాదాయాల మంత్రి జారీచేసివున్న వుత్తర్వులు రద్దు చేయవలసిందిగా కోరుతూ వేసుకున్న రిట్ దరఖాస్తును విచారణకు హైకోర్టు అనుమతించింది.

ఆంధ్రప్రదేశ్ ధర్మదాయాల మంత్రి జూన్ 6 న చేసిన ఒక ఉత్తర్వు దాసకు రాకుండా దేవేంద్రదాస తీసుకొచ్చిన వైరాగ్యము మహంతుగా ప్రకటిస్తూ వుత్తర్వు జారీచేశారు. ఈ వుత్తర్వును రద్దు చేయగోరుతూ ఈ రిట్ దాఖలయింది.

అర్జీదారుడు దరఖాస్తులో ఇలా పేర్కొన్నారు: "రాజేంద్రదాసజీ తిరుగిరాడు. గురువు అనుయాయి కూడా కాడు. ॥ ॥ మహంతు వారాయణదాసీగారి కొడుకుయిన రుక్మిణి, వారాయణదాసీ తన చివరి రోజుల్లో రాందాస్ తల్లి కనుక్కుని ఆమె అనుగురు కుమారులలో వుంటూ వుండేవారు. 1958 లో వారాయణదాసీ మరణించారు. అప్పుడు ప్రతివాది తమ్ముడు పలికోర్టులో దావావేశారు. రాజీపరిష్కారముగా ఆదావాను ఉపసంహరించుకున్నారు. ॥ ॥ చిత్తాదాసు మహంతు అయ్యారు. 1962 మార్చి 18 న చిత్తాదాస్ చనిపోయారు. ప్రతివాది మళ్లా తనను మహంతుగా ప్రకటించాలని కోరుతూ దావావేసి తాత్కాలిక ఇంజంక్షన్ సాధించారు. దరిమిలా ఇంజంక్షన్‌ను పలికోర్టు తొలగించింది. తమ మఠమునకు మహంతుగా హాతీరాంజీ దాసీచేత నియమించబడి ప్రస్తుతము మఠముపై ఆధిపత్యము చెల్లించుచుటన్నట్లు విన్నవించుకున్నారు. పలికోర్టు వుత్తర్వులు జారీఅయిన తరువాత ప్రతివాది ధర్మదాయాల మంత్రిదగ్గర నుండి ధర్మదాయాల అసిస్టెంటు కమిషనర్ మఠము యాజమాన్యము గురించి తగు ఆదేశాలు పిలుపేకుండానే ఇచ్చి మఠాధిపత్యము నిర్వహించుచుండగా నిర్వాహకుడుగా నిర్ధారించి వుత్తర్వు తీసుకొనివచ్చారు. ఇటువంటి మహంతిగా గుర్తిస్తూ మంత్రి నుండి వుత్తర్వును సంపాదించిన అవకతవకలు ప్రతివాది కొట్టివేయవలసిన వుత్తర్వులు జారీచేయడము పూర్తిగా న్యాయవిరుద్ధము.

ఈ సందర్భములో అర్జీదారుడు ప్రభుత్వము తనపై వుత్తర్వు కాపీని ఇవ్వడానికికూడా నిరాకరించిందని కోర్టువారికి విన్నవించుకున్నారు.

ప్రతివాది రాజేంద్రదాసజీని మహంతిగా గుర్తిస్తూ ప్రభుత్వము జారీచేసిన వుత్తర్వును, దేవాదాయ మంత్రి జారీచేసిన ఇతర తాత్కాలిక వుత్తర్వులను నిలుపుచేస్తూ హైకోర్టువారు మంజూరుచేశారు.

అర్జీదారుని తరపున శ్రీయుతులు కె. కల్యాణరావు, పి. వాగ్భేషయ్య వాదనలు వినిపించారు.

ఉత్తమ పంచాయతీగా పక్కలగడ్డ

బంగారు, జూన్ 20: చల్లపల్లి పంచాయతీ సమితిలోని పక్కలగడ్డ గ్రామ పంచాయతీ ఉత్తమమైనదిగా ఎన్నికైనందున, ఈ పంచాయతీకి రు. 1000 చెక్కును డిప్యూటీకలెక్టరు శ్రీ జయరావు పంచాయతీ అధ్యక్షులైన శ్రీ దాసరి నాగయ్యకు అందజేశారు.

తెలుసుకొని బాగుపడండి!



పాపపుణ్యములు అనుభవించుటకూడ, అపకీర్తిను, మంచులలేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోడానికి ప్రపంచంలోని పెద్దడాక

లావోస్‌లో ఫౌమా అధ్యర్యాన మిశ్రమప్రభుత్వం: యుద్ధం విరమణ

మంత్రివర్గంలో 19 మందికి స్థానం: అమెరికా సంతృప్తి: కొత్త ప్రభుత్వానికి చైనా గుర్తింపు

వాషింగ్టన్, జూన్ 24 :

లావోస్‌లోని రెండు సంవత్సరాల అంతర్యుద్ధం ముగిసి మిశ్రమ ప్రభుత్వం 19 మంది క్యాబినెట్ సభ్యులతో లాంఛనప్రాయంగా యేర్పడ్డది. రాకుమారుడు సౌవన్నఫౌమా అధ్యర్యాన యేర్పడ్డ యీ మిశ్రమ ప్రభుత్వంపట్ల అమెరికా తన సంతృప్తిని వెలిబుచ్చింది. ఈ కొత్తప్రభుత్వానికి అమెరికా కావలసిన సాయమంతా చేయ నిశ్చయపడుతున్నది.

దేశమంతటా యుద్ధం విరమింపజేస్తూ, కొత్తప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీచేసింది. ఇది రేపు మధ్యాహ్నంనుంచి అమలులోకివస్తుంది.

జూలై మొదటివారంలో జెనీవాలో 14 రాజ్యాల సమావేశం జరుగుతుందని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి శ్రీ జోసఫ్ కిక్ అన్నారు. త్వరలోనే యీ మిశ్రమ ప్రభుత్వ మంత్రివర్గం జెనీవా వెళ్లేటందుకు ఒక ప్రాతినిధ్యాన్ని పెన్నుకుంటారని వియంటైన్ వార్త.

నిన్న మిశ్రమప్రభుత్వప్రమాణస్వీకారంలో సౌవన్న ఫౌమా 20 నిమిషాల సేపు ప్రసంగించగా దానికి రాజు అభినందనలతో సమాధానమిచ్చాడు. ఆ తర్వాత తన మంత్రివర్గ సభ్యులను సౌవన్నఫౌమా రాజుకి పరిచయంచేశాడు. రాజకీయ బైదీలనుతన ప్రభుత్వం వదిలేసందని సౌవన్నఫౌమా జెనీవా ప్రభుకు వెళ్ళిన సందర్భంలో సౌవన్నవాంగ్ మిశ్రమ ప్రభుత్వానికి అధ్యర్యం వహిస్తారు.

లావోస్‌లోని పథేట్ లావో మిశ్రమ ప్రభుత్వం యేర్పడినవెంటనే చైనా పెకింగునించి తన గుర్తింపు ప్రకటనను చేసింది. చైనా విదేశాంగమంత్రి లావోస్ విదేశాంగ మంత్రికి యిరుదేశాలు రాయబారులను పంపుకోవాలనేసందేశంకూడాపంపాడు.

మిశ్రమ ప్రభుత్వానికి లావోస్ రాజే స్వయంగా పర్యాభిషేకాన్ని దత్తం చేశారు. బాన్‌ఓప్ ప్రభుత్వం అనుకున్నట్లే నిన్నమధ్యాహ్నం రాజుకే రాజీనామా చేసింది.

19 మంది క్యాబినెట్‌లోను 11 మంది పథేట్ లావోవారు 4 గురు మితవాదులు 4 గురు తటస్థవర్గంవారు వుంటారు. ఈ మూడుపక్షాల వాయకులూ అయిన రాకుమారులు మిశ్రమ ప్రభుత్వ ఒప్పందంపై సంతకంచేసిన 11 గోలులకు యీ మంత్రివర్గం వాట్ సహాకెట్‌లోని పవిత్ర బుద్ధప్రతిమ ఆలయంలో ప్రమాణ స్వీకారం చేస్తారని తొలుతే ప్రకటించారు.

దేశమంతటా యుద్ధం విరమింపజేస్తూ నూతన ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వు ప్రకటించింది. ఈ ఉత్తర్వు సోమవారం మధ్యాహ్నం అమలులోకి వస్తుంది.

యుద్ధ విరమణ

యుద్ధవిరమణ ఉత్తర్వుతో పదిసంవత్సరాలుగా దేశంలో చెలరేగుతున్న పోరాటం, గంద్రగోళం సమాప్తి అయినట్లే. 1954లో మొట్టమొదటసారిగా పిన్నింనుంచి, కమ్యూనిస్టుదళాలు పాథెట్ లావోల సహాయంతో డాడిచేశాయి.

అప్పటినుంచి పరపగా తటస్థ ప్రభుత్వాలు, మితవాద ప్రభుత్వాలు పడిపోయాయి.

దేశమంతటా సైనికదళాల అధిపతులకు యుద్ధవిరమణ ఉత్తర్వులు వెళ్లినట్లు సమాచారశాఖమంత్రి ఫేవాంగ్ వచిత్ నెల్లడించారు. నూతన ప్రభుత్వ మంత్రులు నేటిమండే అధికారం చేపడతారని. కొత్తప్రభుత్వ ఉత్తర్వులు నిబంధి శిరసావహించాలని మంత్రివర్గం నిశ్చయించింది.

యుద్ధవిరమణ అమలు పర్యవేక్షించడానికి ఒక మిశ్రమసంఘాన్ని త్వరలో నియమిస్తారు. ఇవి కొద్ద మూడుమండలాలలో, సివిలియన్, సైనికసభ్యులతో మిశ్రమ సంఘాలను నియమిస్తారు. సౌవన్నఫౌమా జెనీవా ప్రభుకు వెళ్ళిన సందర్భంలో సౌవన్నవాంగ్ మిశ్రమ ప్రభుత్వానికి అధ్యర్యం వహిస్తారు.

మిగ్ విమానాల కొనుగోలు

బ్రిటన్ భారతప్రభుత్వాల మధ్యచర్చలు: శ్రీశాండీస్ వెల్లడి

లండన్, జూన్ 23: రష్యానుంచి 'మిగ్' విమానాల కొనుగోలుపై బ్రిటన్ భారత ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరుగుతాయని కామన్వెల్త్ సంబంధాల కార్యదర్శి శ్రీ డంకన్ శాండీస్ నేడిక్కడ తెలియ జేశారు.

భారత పాకిస్తాన్‌లలో వారంరోజుల పాటు పర్యటించి శ్రీ శాండీస్ ఇక్కడకు తిరిగి వచ్చారు.

భారత్ పాశ్చాత్యదేశాలనుంచి విమానాలు కొనేటట్లుగా ప్రయత్నించారా అని విలేఖరులు అడుగగా శ్రీ శాండీస్ ఇలా అన్నారు: ఇది చాలా కష్టమయ్య. శ్రీనెహ్రూతో సంప్రదింపులు జరిపాము. మా ఉభయ ప్రభుత్వాల మధ్య సంభాషణలు కొనసాగుతాయి. ఈలోగా దానిని గురించి బహిరంగంగా చర్చించడం సమంజసంకాదు.

సమిష్టిసంపత్తిలో బ్రిటన్ చేరిక గురించి భారత్ ఆందోళన చెందుతోందని ఒకవేళ చెరితే భారత వాణిజ్యాభివృద్ధికి అవరోధ మేర్పడుతుందని భావిస్తున్నారని శ్రీ శాండీస్ తెలియ జేశారు.

భారతదేశానికి ఎట్టి దెబ్బలాటల్లో కుండా రక్షణలు కల్పించడానికి బ్రస్సెల్స్‌లో ప్రయత్నాలు జరుగుతాయని హామీనిచ్చారు. భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి తమ ఆర్థిక కష్టసుఖాలను వివరించారని కొన్ని వారాలలో సంభాషణలకు లండన్ వస్తారని శ్రీ శాండీస్ తెలియజేశారు.

బందరురేవులో 5 పడవలు 1 స్టీములాంచి జప్తు

దొంగదిగుమతి ఫలితం

బందరు, జూన్ 22: ఇక్కడి రేవు పట్టణంలో విదేశాలకు చెందిన కేడియోలు, గడియారాలు, పెన్నులు, ట్రాన్సిస్టర్లు, బాండీపీసాలు కస్టమ్సు అధికారులు పట్టుకున్నారు.

ఈ సరుకులు చేరవేస్తున్నర్ మామూలు పడవలు, ఒక స్టీములాంచి, అందులోవున్న మామూలు సరుకులు కుమారు లక్షరూపాయలు మించిన విలువగల వాటితోసహా ఈ అధికారులు జప్తు చేసారు.

కస్టమ్సు కలెక్టరు శ్రీ కె. యస్. సుందరరావు, చిలకలూరిపేట ప్రత్యేక సిబ్బంది వలపన్ని మోటారుబోటుతో సముద్రంలోని ఈ పడవలపై దాడి చేసిన విషయం తెలిసినదే. అయితే అరెస్టులేమీ జరగలేదు.

తొలిసారిగా భాషపేరిట ఏర్పడ్డ పంజాబీ విశ్వవిద్యాలయం

రాష్ట్రపతిప్రారంభోత్సవం: విద్యాసంస్థలలో కుల మత రాజకీయకక్షలు తగవని హితవు

పాటియాలా, జూన్ 24:

విద్యాసంస్థలలో కుల, మత, రాజకీయకక్షలకు తావుండరాదని రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నేడు పంజాబీ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం జరుపుతూ సూచించారు.

భాషపేరుతో చెలసిన మొదటి విశ్వవిద్యాలయం ఇదేనని తమకు తెలుసని, అయినా కేవలం ఒక భాషావర్గానికి పరిమితం కాబోదని తాము విశ్వసిస్తున్నామని అన్నారు.

ఇంకా ఇలా ప్రసంగించారు.

"ఈ విశ్వవిద్యాలయం లక్ష్యాలలో పంజాబీ భాషాసాహిత్యాల అభివృద్ధి ఒక్కటే కాదు, శాస్త్రీయపరిశోధనలు, సాంఘిక శాస్త్రాల అభివృద్ధి, ఉన్నత విద్యా పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడంకూడా ఒకటి. పంజాబ్ ప్రజలు స్వాతంత్ర్య పోరాటంలోను, దేశ పారిశ్రామికాభివృద్ధిలోను, పంజాబ్ ప్రజలు వహించిన ప్రముఖ పాత్ర దేశమంతటా ఎరిగినదే. వారి ఉత్సాహం, సౌహార్దం, కఠినశ్రమ, త్యాగబుద్ధి, వెనుకటికంటే ఇప్పుడే ఎక్కువ అవసరం. మనం ఈనాడు మతాలకు తగాదాలకు, చిలిపితగాదాలకు, శక్తిని దుర్వినియోగపరచరాదు."

"యువజనుల హృదయాలు, మనస్తత్వాలు, సక్రమమైన పద్ధతిలో రూపొందించే బాధ్యత అధ్యాపకులకు ఎంతగానో వున్నది. ఈ సంగతి పదే పదే చెప్పనవసరం లేదు. అయినా ఉపాధ్యాయుని పాత్ర, స్థానం, గురించి సుదీర్ఘమయిన అవగాహన మనకు లేనట్లు కనుపిస్తున్నది. జాతీయ సమైక్యత, మనం ఎదుర్కొనే సమస్యల శాంతియుత పరిష్కారం, అనేవిషయాలపై ఉపన్యాసాలద్వారా సిద్ధించవు. తగిన విద్యా విజ్ఞాన చైతన్యాలు కలగాలి: "పేర్పాటు వాదాలను అరికట్టాలి. ఉపాధ్యాయులే తమ ప్రవర్తనద్వారా ఆదర్శప్రాయులు కావాలి. పక్షప్రవర్తనకు ఆత్మనిగ్రహం చాలా అవసరం."

విమానాల బేరంలో బ్రిటన్ మాటతప్పుతు

రష్యన్ 'మిగ్'లను కొనదలచిన కారణం: రాజ్యసభలో ప్రధానమంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 24: యుద్ధ విమానాలకు కావలసిన ఇంజన్లు సరఫరా చేస్తామని ఆ తరువాత తమ చేతి కొదని బ్రిటన్‌మాట తప్పినందువలనే, భారతి ఇంజన్లగ్ బృందాన్ని రష్యా పంపించవలసిందని, వారు వెళ్ళి, రష్యన్ మిగ్ విమానాలు మనదేశానికి బాగా ఉపయోగపడతాయని నివేదిక సమర్పించాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిన్న రాజ్యసభలో విదేశీ వ్యవహారాల పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

ఇందుకు సంబంధించిన వాస్తవాలు చాలా సూక్ష్మమైనవి. ఇదో పెద్ద అంతర్జాతీయ సమస్య అవుతుందనే నే చెప్పేదూ అనుకోలేదు" అంటూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

అమెరికా పాకిస్తాన్‌కు సూపర్ జెట్ విమానాలను సరఫరాచేసిన నాటినుండి భారత రక్షణ దళాలు ఆందోళన చెందాయి. అందువల్ల భారత వైమానిక దళాన్ని పటిష్టం చేయాలని ప్రతిపాదించటం జరిగింది. నామటుకు నేను విదేశాలనుండి మొదటిరకం కొనుగోలు చేసేకన్నా దేశంలోనే రెండవరకం తయారు చేసుకోవటం మేలనుకున్నాను. బెంగుళూరు కొన్పూరులలో శబ్దవేగాధిగాములు, రవాణా విషయంలో జరిగిన కృషి ప్రోత్సాహకరంగా ఉంది. మన రక్షణదళాలు ఆందోళన చెందగానే బయటినుండి కొనుగోలుచేసే బదులు శబ్దవేగాధిగాములైన విమానాలు దేశంలో ఉత్పత్తి చేయటం మంచిదని భావించాము.

బెంగుళూరులో తయారుచేసే శబ్దవేగాధిగామికి తగిన ఇంజనును తెచ్చే అవకాశాలు పరిశీలించేందుకుగాను ఒక భారతి యింజినీర్ల బృందం రష్యా వెళ్ళింది. ఇంతకుముందు ఈ ఇంజనులు సరఫరా చేయటాని కంగీకరించి బ్రిటన్ మాట తప్పి ఇంజనులు సరఫరా చేయజాలనపటమే అందుకు కారణం. ఇంజను ఇవ్వటానికి రష్యా అంగీకరించింది. కాని ఆ ఇంజను మన విమానానికి సరిపోదు. అందువల్ల విమానం డిజైను మార్చాలన్నారు. అందుకు మన భారతి యింజనీర్లు అంగీకరించలేదు. అప్పుడు మనకెట్టి అనుకూలమైన విధంగా ఇంజనే మార్చటానికి రష్యా అంగీకరించింది.

ఇదీ ఇప్పటి పరిస్థితి. వాలుగైదు రోజులక్రితం మరో ఆధికార్ల బృందం మాస్కోకువెళ్ళింది. వీరువెళ్ళింది ఇంజను విషయంలో మాత్రమే, ఆ యింజనును బెంగుళూరులో తయారుచేసే విమానానికి ఎలా అమర్చాలనే విషయం చర్చించటానికేను.

రష్యా వెళ్ళిన మొదటి అధికార్ల బృందం మిగ్‌లు భారత్‌కు సరిపోతాయని నివేదిక సమర్పించింది. ముఖ్యంగా వాటిని ఉత్పత్తి చేసే విషయంలో ఈ నివేదికను ప్రభుత్వం చర్చిస్తున్న సమయంలో ఈ విషయం ఎలాగో బయటకు పొక్కింది. ఇక్కడి పత్రికలకేకాక అమెరికా బ్రిటన్, తదితర దేశాలలోని పత్రికలకు కూడ ఎక్కింది. ఇక్కడ అక్కడనుండి వచ్చిన రణగొణధ్వని ఆశ్చర్యకరం.

పాకిస్తాన్ అమెరికానుండి కొన్ని విమానాలు తెచ్చుకున్నదనీ, భారత్ కన్నా ముందుగా వేస్తున్నదనీ, ఇది ఆందోళనకరంగా ఉందనీ అరు సంవత్సరాలక్రితమే నేను అప్పటి బ్రిటిష్ ప్రధానికి లేఖ వ్రాశాను.

అప్పట్లో ఈ విషయం ఆందోళన కలిగించింది. విమానాలు కొనాలనుకున్నాం. తయారుచేయాలని కోరు. కొనాలనిమాత్రమే. అప్పట్లో తయారుచేసే ఆలోచనలేదు. అప్పట్లో కొందామనుకున్న వాటిలో రష్యన్ ఇల్యూషియన్ విమానాలుకూడ ఉన్నాయి. అప్పటివరకూ అమెరికా, బ్రిటన్ ఫ్రాన్సులనుండి మునహా మరే యితరదేశం నుండి మనం విమానాలను కొనలేదు. అవన్నీ చిన్నవి పలయాన్ని దాటిపోలేదు. ఆ స్థితిలో అప్పట్లో ఇక్కడనున్న ఒక బ్రిటిష్‌మంత్రి ఈ విషయాన్ని మాతో చర్చించటం జరిగింది. మీరు మామూలు మార్కెట్‌ను దాటి వెళ్తున్నారు. మీరు రష్యన్ విమానాలను కొంటే అందువల్ల మాకు దెబ్బ తగులుతుంది.

ఇంతకాలం మనం పరస్పర చేసారాలు కలిగిఉండటమే అందుకు కారణం అన్నారు. ఇల్యూషియన్ విమానాలు కొనవద్దని ఆ అంగ్ల మంత్రి నాతో వాదించాడు. నిజానికి విమానాలు అమ్మవని అంతకుముందే బ్రిటన్ మనకు స్పష్టంచేసి ఉన్నందున ఇల్యూషియన్ విమానాలుకొనాలనిమనంఆలోచించాం. ఆ విషయం ఆ మంత్రికి చెప్పాను. 'మేము వెళ్ళి ఆ విమానాలు మీకు సరఫరాఅయేట్లు చూస్తాం' అన్నాడాయన. ఇంతకుముందే విమానాలు అమ్మనని బ్రిటన్ అన్నాకూడ ఆయన నీమాట అన్నాడు. ఇక మంచిఆనండి చెడుఆనండి అసమయంలో బ్రిటిష్‌విమానాలు కొనాలని నిర్ణయించాం. ఏ స్వతంత్రదేశమైనా తన యిష్టంవచ్చిన చోట విమానాలనుకొనీ, మరేమైనా గానీ కొనుగోలు చేయవచ్చు. అలాగే భారత్‌కూడ. ఈ కొనుగోలును వీటో చేసే అధికారం ఏ ఇతరదేశానికీ లేదు. వుందని ఎవరూ అనలేరు. అనలేదు. మన యిష్టం చ్చినది మన యిష్టంవచ్చిన చోట కొనే అధికారం మనకు వుందని వారంగీకరిస్తున్నారు. కాని మనం మామూలు మార్కెటును దాటి వెళ్తున్నందుకు విచారం తెలియజేస్తున్నారు. దీని అంతిటి వెనుకాలా తాము చేసే సయంప్రత్నం వుంది. ఆమాట వారు అనరు. సహాయం లభించేట్లు చూస్తామంటున్నారుకూడ.

చక్రాల బళ్లతో చేపల అమ్మకం నిలుపుదల

హైదరాబాద్, జూన్ 23: జూలై, ఆగస్టు నెలలు చేపలు పట్టడానికి తగిన సమయం కొనందున హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో చేపల విక్రయం మత్స్యశాఖకు సాధ్యంకాదు.

జూలై 1 వతేదీ నుంచి ఆగస్టు 31 వ తేదీవరకు బంజారా హిల్స్, సనత్ నగర్, ఎర్రమంజిల్, మలక్‌పేట్, అశోక్ నగర్‌లలో తోపుడుబండ్ల ద్వారా చేపల అమ్మకం జరగదు. అయితే మత్స్యశాఖ అమ్మకం విభాగంలో చేపల అమ్మకం కొనసాగుతుంది. చక్రాల బండ్లద్వారా హైదరాబాదులో చేపల అమ్మకం సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి మామూలుగా సాగుతుంది.

ఫ్రెంచి విమాన ప్రమాద కారణం

పెనుగాలి అని సూచన

పాయింటే-ఏ-పిత్రే, గ్వాడెలూప్ (ఫ్రెంచి వెస్ట్ ఇండీస్,) జూన్ 24,

ఎయిర్ ఫ్రాన్స్ బోయింగ్ విమానం మొన్న ఉదయం 1500 అడుగుల ఎత్తుకల కొండను ఢీకొని పగిలిపోవడానికి కారణం ఎండకాలపు పెనుగాలి లేపిన దుమారంలో విమానికునికి దారి తెలియక పోవడమేనని తెలియవచ్చింది.

విమాన ప్రమాదంలో 110 మంది మరణించినట్లు తొలి వార్తలు తెల్పినా 112 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అనంతర వార్తలు వెల్లడించినవి. 30 శవాలు దొరికినవి. ఒక పాపతో పాటు ఆరుగురు మాత్రమే గుర్తుపట్టబడినారు. జూన్ 21 వ తేదీనే విమానాన్ని తీవ్రంగా తనిఖీచేసి మొట్టమొదటిసారి వినియోగంలోనికి తెచ్చారు. మర్నాడే ప్రమాదానికి గురి అయినది.

ఒక ఇంజను నుంచి మంటలురాగా తాము చూచామని, దరిమిరా ఈ విమానం పర్వతశిఖరాన్ని ఢీకొని భగ్నమన్నదని పరిసర ప్రాంతాలవారు అన్నారు.

కృష్ణ మీనన్

న్యూయార్క్, జూన్ 23 : కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో జరిగిన చర్చలో భారతప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శ్రీ వి. కె. కృష్ణ మీనన్ రేపు (ఆదివారంనాడు) లండన్ మీదుగా స్వదేశానికి తిరిగి వెడతున్నారు.

మంగళవారం ఉదయం లండన్‌నుంచి బయలుదేరి, ఆ రోజే న్యూఢిల్లీ చేరుకొంటారు.

కర్నూఫులీ డాం నిర్మాణం అంతర్జాతీయ నేరం

ఢిల్లీవర్గాల అభిప్రాయం: భారత్‌తో చేసుకున్న ఒప్పందానికికూడాతిలోదకాలు

న్యూఢిల్లీ, జూన్ 22: కర్నూఫులీ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్న పాకిస్తాను అంతర్జాతీయ న్యాయసూత్రాలను ధిక్కరించిందని అంతేగాక భారత పాకిస్తానుల మధ్య జరిగిన ఒప్పందాన్నికూడా తిరస్కరించిందని యిక్కడి ఢిల్లీ అధికారవర్గాలు భావిస్తున్నారు.

ఈ ప్రాజక్టు నిర్మాణం తలపెట్టినందువల్ల భారతి భూభాగంలోని కొంతిమేర ఎట్టి హెచ్చరికకూడా లేకుండానే మునిగిపోయింది. ఇది భారత ప్రభుత్వంతో దాని కవసరమైన నష్టపరిహారం గురించికూడా ఎట్టి ఒప్పందం జరగకమునుపే జరగడం శోచనీయం.

పైగా అంతర్జాతీయ నేరాన్ని పాకిస్తాను ఎటువంటి సంజాయీషీగాని కారణంగాని చూపి ఇంతవరకూ సమర్థించుకోలేదు.

పైనుక ఒకపత్రికాగోష్ఠిలో పాకిస్తాను ఇంధనశాఖ మంత్రి యీ ప్రాజెక్టు నిర్మాణంవల్ల భారత్‌తో చేసుకున్న ఒప్పందానికి భంగం ఎలా వాటిల్లిందో తెలియ జేయాలనే ప్రయత్నం మాత్రం చేశారు.

కర్నూఫులీ డామ్ పూర్తిగా నిర్మిస్తేగాని భారత్ భూభాగాలు మునిగిపోవు అని పాకిస్తాన్ మంత్రి అనుకోవలం కేవలం నీటిని ముందుగా నిల్వచేయటం మాత్రమే. దీనివల్ల ఆ స్థానంలోని పైలో జిల్లా కొంతి జలమయమై పోతుంది. పాకిస్తాన్ ఎన్ని చెప్పినా యీ వాస్తవాన్ని ఎవ్వరూ కొదనలేని ఢిల్లీ అధికారవర్గాలు భావిస్తున్నాయి.

వాషింగ్టన్, జూన్ 21 : జెనీవాలో జరిగిన 1960-61 టారిఫ్ సమావేశంలో భారత్, జపాన్, హైటీలతో సంప్రతించి ఆదేశాలకివ్వ నిర్ణయించుకున్న సుంకాల రాయితీలను జూలై 1 నుండి అమలుజరుగుతూ అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నేడొక ప్రకటన జారీచేశారు.

సేలంకనుం, నైవేలీలిగ్నైట్‌తో దక్షిణాదినఉక్కుఫ్యాక్టరీసాధ్యం

పరిశ్రమలమంత్రి సుబ్రహ్మణ్యం అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 22 : దక్షిణాదిన సేలం సేలం ఇనుము, నైవేలీ లిగ్నయిట్ ఆధారంగా ఒక ఉక్కు కర్మాగారం దక్షిణభారతంలో ఏర్పడటం సాధ్యమేనని ఆశిస్తున్నట్లు ఉక్కు-భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు తమిళాభిమాన సంబంధించిన పార్లమెంటు సలహాసంఘ సమావేశంలో చెప్పారు.

"నైవేలీ లిగ్నయిట్, సేలం ఇనుము వాడకంద్వారా దుక్కు ఇనుము ఉత్పత్తికగల అవకాశాలు పరిశీలించేందుకు ఒక సాంకేతిక సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. సేలం ఇనుపఖనిజం నాణ్యతకానికి చెందినది. అందువల్ల ఇతర ఇనుపఖనిజాల వినియోగం గురించి పరిశీలించవచ్చునని సూచించాం."

"సాంకేతిక సంఘం సిఫార్సు ననుసరించి నిపుణుల బృందాన్ని ఇటీవలే తూర్పుజర్మనీ, నార్వేలకు ప్రయోగాలు పరిశీలించేందుకు పంపించాం. లో-షాఫ్ ఫర్నేసులు పనిచేసే పద్ధతిని గమనించేందుకు ఈ బృందం పశ్చిమ జర్మనీకూడా వెళుతుంది. ఈలోగా మద్రాసు ప్రభుత్వం యంత్రాల అమర్పుకు తగిన పలాన్ని సేకరించే ప్రయత్నాలు ప్రారంభించింది. పథకం తాలూకు నివేదిక తయారుచేసేందుకు సలహాదారుల సంస్థను నియమించాలన్న ప్రతిపాదన పరిశీలనలో వున్నది."

"1962-63 లో మొత్తం తయారయిన ఉక్కు 40 లక్షల మెట్రిక్ టన్నులు, అమ్మకానికి పిలవ్యే దుక్క ఇనుము 10 లక్షల మె. టన్నులు వుంటుంది. ప్రయోగాలు సఫలమైతే అన్ని ఉక్కు కర్మాగారాలలో ఉత్పత్తి బాగానే సాగుతున్నది. లోపాల నిర్దుబాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పరిస్థితి బాగుపడగలదని, ఆశిస్తున్నామని సుబ్రహ్మణ్యం చెప్పారు. విడిభాగాలు తెగివన్నీ నిల్వచేయించడానికి కూడా నిశ్చయించినట్లు తెలిపారు.

డ్రైమిక్స్ పోటీ గెలవండి

రూ.8,000

నగదు బహుమానాలగా

ముగింపు తేదీ

30, జూన్ 1962

వరకు

పొడిగింప బడినది

1వ బహుమానము రూ. 3,500
2వ బహుమానము రూ. 1,000
3వ బహుమానము రూ. 500
30 బహుమానములు
బహుమానము ఒక్కొక్కింటికి
రూ. 100

డ్రైమిక్స్ మీ బిడ్డ ఆరోగ్యానికి
మీ మంచుల దుఖానం నుంచి
ఎంట్రీ కూపను పొందండి

NATIONAL BG 1205

పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం, ప్రోత్సాహానికి పిలుపు

అఖిలభారత జాతీయ రైల్వే సమాఖ్య సభలో అధ్యక్షులు శ్రీ వాసవాదా విజ్ఞప్తి

జయపూర్, జూన్ 24: పరిశ్రమలలో కార్మికులను సమాన భాగస్వాములుగా చూడటంద్వారా వారిని పనిలో బాగా ప్రోత్సాహపరచి వీలైనంత ఎక్కువ కృషి వారు ధారపోసేట్లు చేయవచ్చునని భారతి రైల్వేపనివారల జాతీయసమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. వాసవాదా నేడు సూచించారు.

సమాఖ్య ఆరవ వార్షిక సదస్సుకు అధ్యక్షతవహిస్తూ ఇంకా ఇలా ప్రసంగించారు.

"నిర్వహణలో కార్మికులు పాల్గొనడంద్వారా వారి మనసికి స్థాయి తెరగుతుంది. వారి మనస్సు పనిలోనే లగ్నమయ్యేట్లు చేయాలంటే వారికి పరిశ్రమ గురించి బాగా బోధపరచాలి. సరియైన శిక్షణ నివ్వాలి. లక్ష్యంపట్ల నిజాయితీ పెంపొందాలి. ప్రణాళికాసంఘం దీన్ని తన నివేదికలో చేర్చింది. ప్రభుత్వంకూడా ఆమోదించి తృతీయ ప్రణాళికలో దీనినే తన కార్మిక విధానంగా పేర్కొన్నది."

"పరిశ్రమ సమాజానికంతకూ చెందినది. ఒక్క యజమానికిగాని పనివారికిగాని చెందినట్టిదికాదు. కనుక పరిశ్రమకు హాని కలిగినే కార్మికులు నేరం చేసినవారవుతారు. తగాదాలు, విభేదాలనేని, పరిశ్రమకు నష్టం లేకుండా పరిష్కరించుకోవాలి. శాంతియుత మార్గాలు, సంప్రతింపులు, మధ్యవర్తిత్వం, అనుసరణీయం."

"పారిశ్రామిక తగాదాలు మధ్యవర్తీర్పు ద్వారా పరిష్కరించబడాలి. ఈ సూచనను వేలినసంఘంకూడా ఆమోదించింది."

"భారతరైల్వేలకు పారిశ్రామిక తగాదాల చట్టం వర్తింపజేసి తగాదాలన్నీ చట్టప్రకారం తీర్పుకునివేదించబడాలి. అది జరిగేవరకు ప్రభుత్వరంగ పరిశ్రమలు పురోభివృద్ధి గాంచవు."

"ఇటీవల కరువుబత్తెం పెంచడం బాగానే వున్నది. కాని దానివల్ల అరికొద్దిమైన ఇబ్బందులు తీరవు. ఎందుకంటే జీతాలు ధరలపెరుగుదలకు సమంగా ఎన్నడూ అందుకోవడం లేదు. కనుక ఈ ధరల పెరుగుదలను అదుపుచేయలేకపోతే కార్మికుని జీతం పెరుగువన్నా, అతని కొనుగోలుశక్తి పడిపోతూనే వుంటుంది."

భూమి శిస్తు హెచ్చింపు

స్వతంత్రపార్టీ తీవ్రవిమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 23: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ శాసనసభాపక్షము నిన్న ఇక్కడి సమావేశమై భూమిశిస్తును పెంచేటంచే ప్రభుత్వం ప్రతిపాదనను తీవ్రముగా విమర్శిస్తూ ఒక తీర్మానము చేశారు. సమావేశానికి శ్రీ గొతు లచ్చన్న అధ్యక్షతవహించారు.

వ్యవసాయ ఖర్చులు, తదితర వస్తువుల ధరల పెరుగుదలను ప్రభుత్వము గమనించలేదని ఆ తీర్మానములో పేర్కొన్నారు.

కాంగ్రెసువారి సహకార సేద్యగొంతెమ్మకోర్కె పెరవెరుటకు వీలుగా రైతులు భూములను వదులుకొనిపోయే ఈ ప్రతిపాదనను విరమించుకోవలసిందిగా స్వతంత్రపార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చేపల అమ్మకం నిలుపుదల

హైదరాబాద్, జూన్ 23: జూలై, ఆగస్టు నెలలు చేపలు పట్టడానికి తగిన సమయం కొనందున హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో చేపల విక్రయం మత్స్యశాఖకు సాధ్యంకాదు.

జూలై 1 వతేదీ నుంచి ఆగస్టు 31 వ తేదీవరకు బంజారా హిల్స్, సనత్ నగర్, ఎర్రమంజిల్, మలక్‌పేట్, అశోక్ నగర్‌లలో తోపుడుబండ్ల ద్వారా చేపల అమ్మకం జరగదు. అయితే మత్స్యశాఖ అమ్మకం విభాగంలో చేపల అమ్మకం కొనసాగుతుంది. చక్రాల బండ్లద్వారా హైదరాబాదులో చేపల అమ్మకం సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి మామూలుగా సాగుతుంది.



క్రాంప్టన్
—మీ పంప్ సెట్లకు మీరు నమ్మదగిన
మోటారు



మీ పొలానికి బాగా నమ్మకంగా పనిచేసే పంప్ సెట్ ఎంతైనా అవసరముంటుంది. ఎందుకంటే దీని రిపేరీకి పట్టణాల్లో ఉండే సౌకర్యాలు మీకు లేకపోవచ్చు. పంప్ సెట్‌కు ముఖ్యంగా అయువుపట్టు మోటారు అవడంచేత మీరు వాస్తవంగా దృఢమైన మోటారు తీసుకోవాలి. అందుచేత విజయోత్సాహంతో వ్యవసాయదారులు స్థిరపోటా తమ పంప్ సెట్‌కి క్రాంప్టన్ మోటారే కావాలంటారు – ఇది సాధారణంగా చెడిపోదు కాబట్టి.

స్క్వీరల్‌కేజ్ లేక స్లిప్‌రింగ్ మీకు అనువగు రేటింగులలో క్రాంప్టన్ మోటారులను కొనుక్కోవచ్చు. 3 హెచ్. పి., 5 హెచ్. పి., 7.5 హెచ్. పి., లేక 10 హెచ్. పి. ఇంకా ఇతర రేటింగులుకూడా లభిస్తాయి మీకు కావాలంటే.

పూర్తి వివరాలకు వీరికి వ్రాయండి: క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్
హెడ్ ఆఫీసు: వెకంట్‌రైన్ బిల్డింగ్, మద్రాసు-1
బ్రాంచీలు: బెంగుళూరు – కోయంబత్తూరు – సికింద్రాబాద్ – విజయవాడ

JWT/CE/M/1672

భారత సూచనకు పిపణి నిరాకరిణ

న్యూఢిల్లీ అధికార వాణిజ్యవర్గాల విచారం

న్యూఢిల్లీ, జూన్ 21: నూలు వస్త్రాల తిరుమతిపై ఉమ్మడి విక్రయ టారిఫ్ ముందటి విధింపును బాయిదా వేయాలన్న భారత పాకిస్తాన్ కోర్కెను విపణి దేశాలు తిరస్కరించినందుకు ఇక్కడి అధిక, వాణిజ్య, పరిశ్రమల వర్గాలు చాలా ఆశాభంగం చెందాయి. అయితే విక్రయ ద్రవ్యాన్ని భారత, పాకిస్తాన, శ్రీలంకలు తమ ఆర్థిక కార్యక్రమాల అమలుకు, విరివిగా సమకూర్చుకోవాలన్న యథార్థాన్ని గుర్తించి, ఈ దేశాలతో విడి విడిగా సప్పందాలు గావించుకోవాలన్న సూచనను విపణి దేశాలు చేయడం పట్ల హర్షం వెల్లడించాయి.

భారత ప్రతిపాదనను తిరస్కరించారు. నూలు విపణిలో బ్రిటన్ చేరాక అనగా 1963 జనవరి 1 నుంచి భారత, పాకిస్తాన్ల ప్రతి వస్త్రాలపై ఉమ్మడి టారిఫ్‌లో 30 శాతం విధింపు జరుగుతుంది. దీనివల్ల బ్రిటన్‌కు భారత వస్త్ర ఎగుమతులు చాలా దెబ్బతింటాయి. శ్రీ కాండీస్ భారత నాయకులతో జరిపిన చర్చలు, భారత అధ్యక్షుడు బ్రిటన్ హైకమీషనరు తమ ప్రభుత్వానికి అందజేయడం ఇదంతా చూడగా, భారత సూచనను ఆమోదిస్తారనే అనుకుంటూ వచ్చారు. అంతేగా ఈ మూడు దేశాల వ్యాపారం దెబ్బతింటే ఏవో చర్యలు తీసుకోవచ్చని విపణి సూచించడంపట్ల కూడా ఇటీవలి రోజులు విచారం వెల్లడిస్తున్నాయి. పారిశ్రామిక సరుకుల దిగుమతులపై ఉమ్మడి టారిఫ్‌ను క్రమంగా విరివింపజేస్తామని హామీ నివ్వడం ఒక్కటే కొంత మెరుగుగా కనుపిస్తోందని, అదీకూడా "నెమ్మదిగా వర్తించడం" అనేది ఆచరణలో ఎలా వుంటుందో చూడవలసి వున్నదని అంటున్నారు.

శ్రీ మెయిర్లీ త్వరలో లండన్, పారిస్, బ్రసెల్స్, బాన్, రోంలలో చర్చలు జరుపనున్నారు గనుక వాటి ఫలితంగా అయినా భారత ప్రతిపాదనలలో ముఖ్యమైన కొన్నిటిని ఆమోదించవచ్చునని ఆశిస్తున్నారు.

విపణి మంత్రిమండలి చేసిన సమావేశంలో 16 ఆఫ్రికన్ అప్పనియేట్ రాజ్యాలు, మెడగాస్కర్‌కు కలిపి మొత్తం 78 కోట్ల డాలర్లు ఆర్థిక సహాయం చేయాలని సూత్రప్రాయంగా ఆమోదించింది.

150 పడకలతో ఎర్రగడ్డలో ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కడుతున్న ఆస్పత్రి భవనానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శంఖుస్థాపన చేస్తున్న దృశ్యం (జూన్ 16).

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్ల నియామకానికి జాబితా

మిడుతల నిర్మూలనకు చర్యలు; రొయ్యచేపలు విదేశాలకు ఎగుమతి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 21: రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్ల నియామకానికి గత అయిదేళ్ళుగా పేర్ల జాబితాను తయారుచేసియుండలేదని ఆరోపించడం పొరబాటని, తాత్కాలిక జాబితాలను తయారుచేసి వుంచుకోవడం జరిగిందని రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ రామారావు ప్రశ్నకు సమాధానమిస్తూ, 1-11-56 కు పూర్వం తయారు చేసిపెట్టిన జాబితాలో నిడిప్యూటీ కలెక్టర్లను తాత్కాలికహోదాలో వుంచారని అయితే ఇంకా మెంటు మంజూరు చేయడానికి తాత్కాలిక పదవీవ్యవధూకూడా పరిగణించాలని ప్రభుత్వం ఈ తీర్మానాన్ని పంపుగుండ్ల ఆ డిప్యూటీ కలెక్టర్లుకూడా ఇంక్రిమెంట్లు పొందుతున్నారని మంత్రి వివరించారు. డిప్యూటీ కలెక్టర్ల నియామకం విషయంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను సంప్రదించలేదని ఆయన తెలిపారు.

భద్రాచలం తాలూకాలో పంచాయితీ ఎన్నికలు

ప్రణాళిక, పంచాయితీరాజ్ శాఖా మంత్రి శ్రీ డా. ఎమ్. చెన్నారెడ్డి భద్రాచలం, నూగూరు తాలూకాలలో జూన్ 19 న జరుగవలసియున్న పంచాయితీ ఎన్నికలు బాయిదా వేయడానికి గల కారణాలు శ్రీ రాజగోపాల నాయుడుకు వివరించారు.

ఖమ్మంజిల్లాలోని భద్రాచలం, నూగూరు పశ్చిమగోదావరిజిల్లాలో నిమ్మలపరం తాలూకాలలో పంచాయితీల వ్యవస్థీకరణను గ్రామాల విభజించడంలో కొన్నిలోపాలు జరిగాయని ప్రభుత్వానికి ఆరోపణలు వచ్చాయని, ప్రస్తుత విభజనవల్ల కొండజాతి ప్రజలకు అన్యాయం జరుగగలదని తెలియజేయబడిందని, ప్రభుత్వ మీనియమాన్ని జాగ్రత్తగా పరిశీలించినమీదట ఆయా ఏజన్సీప్రాంతాలలో ఎన్నికలను పంచాయితీ రాజ్ కమీషనరే ఆలోపాలను పరిశీలించి, నివారించే వరకు వాయిదావేయాలని డా. చెన్నారెడ్డి వివరించారు.

రొయ్యచేపలవల్ల విదేశీద్రవ్యం

మత్స్యపరిశ్రమ, పశుసంగణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పళ్ళంరాజు శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ, కప్పలకాళ్ళు, రొయ్యలను ప్రభుత్వం స్వయంగా ఎగుమతి చేయదలచలేదని, ప్రయివేటుసంస్థలు ఎగుమతి చేయడానికి కంకణం కట్టి స్తే అందుకు తగిన సౌకర్యాలు కలిగించగలమని హామీఇచ్చారు ఈ పథకానికి ఖర్చు క్రింద 1962-63 సంవత్సరంలో రు. 1,12,670 లు కేటాయించటం జరిగిందన్నారు అమెరికాలో కప్పల కాళ్ళకు, రొయ్యలకు మంచి గిరాకీ వుందని, అదేశాలకు ఎగుమతిచేస్తున్నారని వెల్లడించారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, రొయ్య చేపల ఎగుమతివల్ల విదేశీ ద్రవ్యం బాగా లభిస్తున్నదని, ఈ పరిశ్రమ కాకినాడ, విశాఖపట్టణాల కేంద్రాలలో చురుకుగా సాగుతోందని తెలియజేశారు.

భారతీయులు కప్పలు, కప్పలకాళ్ళు, రొయ్యలు మొదలయినవి భుజించడం గనుక ప్రభుత్వం వాటి పరిశోధనాభివృద్ధికి పథకాలు తయారుచేయలేదని శ్రీ పళ్ళంరాజు తెలిపారు.

మంత్రి అడిగిన సభ్యుని మరొక ప్రశ్నకు జవాబిస్తూ, ప్రాంతీయ పశు పోషక కేంద్రాన్ని నెలకొల్పే విషయం కేంద్ర ప్రభుత్వాలు చేతలో వున్నదని, కృష్ణా జిల్లా కైకలూరు తాలూకాలోని కొల్లేరు సరస్సు ప్రాంతాన్ని ఇందుకు వినియోగించడానికి సంకల్పించారని తెలియజేశారు.

మిడుతల బీభత్స నిర్మూలనకు చర్యలు

భారత - పాకిస్తాన్ ప్రాంతాలలో మిడుతలస్థితి ఈ ఏడుకూడా తీవ్రంగా వుంటుందని మిడుతల నిర్మూలన నిపుణులు మొన్న మూర్తిలో సమావేశమై వెల్లడించిన అంశాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసునని వ్యవసాయ మంత్రి శ్రీ కేలరామారెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలోని నిర్దిష్టప్రాంతాలలో మిడుతల నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటున్నారని, పాంతికి సహాయం, నిరోధకమందులు, నివారణ పరికరాలు ఇవ్వబడుతున్నవని మంత్రి వెల్లడించారు.

తెలంగాణా హెచ్.ఎస్.సి.

హైదరాబాదు, జూన్ 22:— తెలంగాణా ప్రాంతంనుంచి హెచ్.ఎస్.సి; హెచ్.ఎస్.సి. (బహుళార్థక భాషా) పరీక్షలకుగాని ఆక్టోబర్ పరీక్షలకు కూర్చొనబోయేవారికి జూలై 5 వ తేదీ ఆఖరు తేదీగా ప్రకటించారు. జూలై 12 వరకూ వారికి 2 రూపాల 'లేట్‌ఫీ'తో ఆఖరు తేదీగా ప్రకటించారు. అదే లేట్‌ఫీతో ఆఖరు తేదీ.

పిల్లల్ని రాజకీయాలకు దూరంగా ఉంచే సమస్య

ప్రముఖ పార్టీల సమావేశం అనవసరమని విద్యామంత్రి శ్రీ మాలి అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 22: ఎన్నికల ఉద్యమంలో పిల్లలను వుపయోగించుకోవడాన్ని నేడు రాజ్యసభలో విద్యామంత్రి, డా. కె. ఎల్. శ్రీమాలి రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు. అట్టి అంగీకారానికి రాజకీయ పక్షాలన్నీ వస్తే వారు దేనికి భాధితులకు ఎంతో మేలు చేసిన వారవుతారని వారన్నారు.

విద్యార్థులను రాజకీయాలకు దూరంగా వుంచటంగూర్చి చర్చలు జరపటానికి ప్రముఖ రాజకీయపక్షాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ జనసంఘ సభ్యుడు, శ్రీ ఏ. వి. బాజ్‌పేయ్ ఒక తీర్మానం చేపట్టారు. తీర్మానంపై జరిగిన చర్చలో కలుగచేసుకుంటూ డా. శ్రీమాలి జాతీయ సమైక్యతా సమావేశం ఈ సమస్యను పరిశీలిస్తున్నందున వేరే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరంలేదని అన్నారు. విశ్వవిద్యాలయాలు ప్రజాస్వామ్యాన్ని పోషించే సంస్థలు, భావి పౌరుల శిక్షణకేంద్రాలుగా ఉండటం చేత చదువును, బొత్తిగా రాజకీయాలు లేకుండా చేయడం సాధ్యం కాదన్నారు.

మరివిచక్షణాయుత రాజకీయాలకు విద్యార్థులను దూరంగా వుంచేందుకు తటస్థపక్షాల ప్రతినిధులు సమావేశమై ఒక అంగీకారానికి రావాలని శ్రీ భూపేష్‌గుప్తా (క) ఒక సవరణ చేశారు.

కొందరు తీర్మానానికి అనుకూలంగా కొందరు ప్రతికూలంగా మాట్లాడారు.

శ్రీ ఏ. డి. మణి (ఇం) తీర్మానాన్ని ఆహ్వానిస్తూ అట్టి సమావేశం వల్ల సత్ఫలితమేదైనా వుంటుందా అని విరాళి చెందారు.

విద్యాలయాలలో అల్లర్లకు కారణం కుంగ్రులు విద్యాలయ వ్యవహారాలలో అవసరపరిశీలనం కల్గించుకోవటమేనని వారన్నారు.

శ్రీ అక్బర్ అలీఖాన్ (కాం-ఆంధ్ర) కూడాదుతూ విద్యార్థులకు వివిధ రాజకీయ సృష్టధాలను పరిశీలించటానికి అవకాశం చేసుకోవటానికి సంపూర్ణ స్వేచ్ఛవుండాలని అభిప్రాయపడ్డారు.

శ్రీ రఘువీర రెడ్డి (ఇం-ఆంధ్ర) అసలుసమస్యరాజకీయాలు కాదనివిద్యాలయాలలోని క్రమశిక్షణా లోపమేనని అన్నారు. విద్యార్థులను రాజకీయాలకు దూరంగా వుంచటం సాధ్యంకాకపోయినప్పటికీ ముందు వారు శ్రద్ధగా చదువుకోవటమే వారి విద్యపై ఆసక్తిని గుర్తింపజేయాలని వారు చెప్పారు.

సభ రేపటికి వాయిదాపడింది. రేపు సభ విదేశీవ్యవహారాలపై చర్చ జరుపుతుంది.

నల్లమందు తిని ఆత్మహత్యాప్రయత్నం

మదురైలో సంఘటన: యువతి దుర్మరణం

మదురై, జూన్ 20: ఒక పదునొకండు సంవత్సరాల యువతిని, మరియొక్క పదిహేను పదహారేళ్ళ ప్రాయంగల బాలుడను విషం తిని మరణించే ప్రయత్నం చేసినందున యిక్కడి జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. ఈ ముగ్గురూ నల్లమందు తిని ఆత్మహత్యకు పూనుకున్నారని తెలుస్తోంది. బాలే ముగ్గురు మూడు వేర్వేరు ప్రాంతాలకు చెందినవారు.

యువతి ఆస్పత్రిలో చేర్చిన కొన్ని క్షణాలకే మరణించింది. బాలు లిద్దరూ కోలుకుంటున్నారు. ఆ పిల్ల గృహస్థుల ప్రాణం తీసుకున్నదనీ యీ బాలురు పరీక్షలు తిప్పిపోయినందున నల్లమందు తినేశారని తెలుస్తోంది.

బీహార్, యు. పి. సరిహద్దు సమస్య

న్యూఢిల్లీ, జూన్ 21: బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు వివాదంలో ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ పి. ఎం. త్రివేది మధ్యవర్తిగా వుండటానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారని నేడు లోక్‌సభలో దేశీయాంగ మంత్రి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వెల్లడిచేశారు.

శ్రీ త్రివేది ఇంకా తెలుపనిది ప్రారంభించలేదని వారు ఈ విషయమై అవధికాలు సంప్రతిస్తారని వివాద ప్రాంతాలను సందర్శించి అనాటి రుజలతో కూడా సంప్రతించవచ్చునని శ్రీ శాస్త్రి తెల్పారు.

విశ్వవిద్యాలయాల్లో సమాజవికాసకోర్సులు

ప్రయత్నాలు జరుగుతున్నటు శ్రీ డే వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 22: విశ్వవిద్యాలయాలలో సమాజవికాస సహకార, పంచాయతీ రాజ్ కోర్సులను ప్రవేశపెట్టటానికి ప్రయత్నం జరుగుతున్నదని నేడిక్కడ సమాజవికాసమంత్రి శ్రీ ఎస్. కె. డే శాసనసభ్యుల ఇష్టాగోష్ఠి సలహా సంప్రతింపుల సంఘానికి తెలియజేశారు.

శాసనసభ్యులు ఈ పర్యటన అమితంగా మెచ్చుకొన్నారు.

ఈ పల్లెటూళ్ళలపై చర్చలకు వున్నతి పాఠశాల విద్యార్థులకు బహుమతులు కూడా యివ్వబడుతున్నట్టు వారు తెల్పారు.

ఈ విషయాలపై మంత్రిత్వశాఖ కేంద్రీకరించే పాలిత్యాన్ని ప్రాంతీయ భాషల్లో అనువదింపచేయటానికి మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు 50 శాతం సబ్సిడీ యివ్వనున్నదని వారు తెల్పారు.

ఈ విషయాలను బోధించే కళాశాలల సంఖ్య ప్రస్తుతానికి 600 పైగా వున్నాయని అవి ప్రస్తుత ప్రణాళిక ముగిసేనాటికి రెట్టింపు కావాలని వారన్నారు.

పంచాయతీ రాజ్ సంస్థలన్నీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు గ్రామప్రజలకు విప్పి చెప్పాలని శ్రీ డే విజ్ఞప్తిచేశారు.

శాసనసభ్యుల 'ఫ్రీడ్' శిక్షణ శిబిరాలు నిర్వహిస్తూ అట్టి శిక్షణం మూడేళ్ళక్రితం ఆంధ్రలో ఏర్పాటు చేయబడిందని అది పంచాయతీ రాజ్యం సత్వరం ఏర్పాటుకావటానికి ఇతోధికంగా సాయపడిందని కేపటినుండి పార్లమెంటు సభ్యులకు ఢిల్లీలో ఒక ఫ్రీడ్ శిక్షణం ఏర్పాటవుతున్నదని వారు చెప్పారు.

అమెరికన్ పర్వతారోహకులు క్షేమం

తప్పిపోయిన నలుగురి జాడి తెలిసినట్టు వెల్లడి

ఖట్మాండూ, జూన్ 22:— న్యాబూన్ కాంగ్ శిఖరం అధిరోహించాలని ప్రయత్నంచేస్తూ దారితప్పిపోయిన అమెరికను పర్వతారోహక బృందంలోని నలుగురూ చాలా దుర్భరమైన పరిస్థితులలో నేపాలు పల్లె ఐఖజ్ జిల్లాలో చిక్కారు. మే 2 నుంచి వీరిజాడ తెలియటంలేదు. వీరిని హెలికాప్టర్ల మీద భద్రమైన చోటుకి చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఊపిరి సలపలేని దగ్గును, జలుబును



తక్షణమే నివారించును

బి. ఐ. కాఫ్ సిరప్

బెంగాల్ ఇమ్యూనిటీ వారి తయారు

పచ్చేఎన్నికలకు ఇప్పటినుండీ కృషి

పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ సంఘం నిర్ణయం

కల్కత్తా, జూన్ 17: 1967 లో జరుగబోయే పార్లమెంటరీ ఎన్నికలకు తక్షణం పని ప్రారంభించాలని నేడిక్కడ పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసుసంఘం సమావేశమై నిర్ణయించింది.

గతిసార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయిన ప్రాంతాలనుండి చక్కని పార్వతిక ఎన్నికలకు నిలబడే కాంగ్రెసు అభ్యర్థులపేర్లను వచ్చే ఏడాది ప్రారంభంలో ప్రకటించటానికి రాష్ట్రసంఘానికి అనుమతి నివ్వాల్సిందిగా అ. భా. కాంగ్రెస్ సంఘాన్ని కోరటానికి సమావేశం నిశ్చయించింది.

సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ అధ్యక్షత వహించారు.

అభ్యర్థుల ఎన్నికకు ముగ్గురి సభ్యుల సంఘం ఏర్పాటుచేయబడింది.

మీ సూటు మీలాగే కష్టపడి పనిచేస్తోంది...

రోజంతా శ్రమించేవరికి సాధారణంగా మూడు వరిగిపోతుంది; వడలోడ్లు ముడతలు పడతాయి. బిన్నీవారి ఆర్డ్‌లిన్ అలాకాదు. మడత చెరగకుండా వలగకుండా వుంచు వరికొత్తదనాన్ని తయారవటంవల్ల అది ఎప్పుడూ కొత్తగావుంటుంది. అవసరమైనచోట్ల ముడతల్ని రాసియడు.

ఆర్డ్‌లిన్ ఎన్నో మందురంగులలో లభ్యమవుతుంది.

ఆర్డ్‌లిన్‌తోపాటు బిన్నీవారి అన్‌వలిన్ వర్టింగ్ వాడండి. అది తెలుపు, గట్టు, కాకి యితర రంగులలో దొరకును.

బిన్నీవారి ఆర్డ్‌లిన్‌ను ధరించండి - అది యిప్పుడు నలగకుండా ఉండు కొత్త పద్ధతిని తయారవుతోంది

QUALITY FABRICS BINNY & CO. MADRAS LTD.

మీకు కావలసినవన్ని బిన్నీవారి గుర్తుండు కంట్రోలు దరలతో ఈ పైనుదోర్థుగల బిన్నీ వ్యాపారస్థులవద్దనే కొనండి.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్ బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి తయారు

JWT/BC-AN-1792

వాటర్‌బరీస్ ఎర్ర లేబిలు కాంపౌండు

దగ్గులూ రొంపలకు దీనిని ఎంచుకొనడానికిగల నాలుగు కారణాలు

1 వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులనూ, రొంపలనూ సత్వరం, సలప్రదంగా నిర్మూలిస్తుంది.

2 వాటర్‌బరీస్ కాంపౌండు లోగల క్రియోసోట్, గమోకాల్ అనేవి, ఊపిరి తిత్తులను శుభ్రం చేయడంలో సాయపడతాయి.

3 వాటర్‌బరీస్ కాంపౌండు కేవలం మందే కాదు, ఒక అద్భుతమైన టానిక్ కూడా. శరీరానికి వ్యాధి నిరోధక శక్తి సమకూర్చడంలో సాయపడుతుంది.

4 వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిని పెంచుతుంది, జీర్ణ శక్తిని వృద్ధి చేస్తుంది, రక్తాన్ని శక్తివంతం చేస్తుంది, వృధా అయిన అవయవాలను తిరిగి సమకూర్చుతుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు ఎర్ర లేబిలు

వార్నర్ — లాంబర్ట్ ఫార్మాస్యుటికల్ కంపెనీ (మితబాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపించబడింది)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.